Issued on 29—11—1958

Volume XVII
No. 4

14th August, 1958
(Thursday)



Andhra Pradesh Legislative Assembly Debates

Part II — Proceedings other than Questions and Answers

OFFICIAL REPORT

CONTENTS — Page No.

NOTE · * at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

PRINTED BY THE OSMANIA PRINTING WORKS, SECUNDERABAD FOR THE DIRECTOR, GOVT. PRINTING PRESS, HYDERABAD-A P

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

[Part II — Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Fourth Day of the Seventh Session of the
Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday the 14th August, 1958

The House met at Half Past Eight of the Clock

[*MR. SPEAKER IN THE CHAIR*]

QUESTIONS AND ANSWERS

(See Part I)

ANNOUNCEMENT RE HIGH COURT'S DECISION ON ELECTION OF MEMBERS FROM GAZWEL CONSTITUENCY

మిస్టర్ స్పీకర్:—గజ్వేల్ రిజర్వుడు సీటు గురించి హైకోర్టు తీర్పు ఇచ్చింది. శ్రీ జె. బి. ముత్యాలరావుగారి స్థానం గెలపబడ్డది. His election is held v lid ఆయన సభ్యుడుగా ఉంటారు. కాని జనరల్ సీటుకు నిలబడ్డటువంటి శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారి ఎన్నిక చెల్లనేరదని హైకోర్టు తీర్మానించినది.

NOMINATION OF MEMBERS TO PETITIONS COMMITTEE

మిస్టర్ స్పీకర్:—పిటిషన్సు కమిటీ నుంచి ఇద్దరు సభ్యులు రాజీనామా ఇచ్చారు. కారణాలు నాకు వ్రాయలేదు. అందుచేత వారిస్థానములలో మరి ఇద్దరిని నియమింము తున్నాను. రా జీ నా మా ఇచ్చినవారు శ్రీ కోదండ రామరెడ్డిగారు, శ్రీమతి సి. అమ్మన్న రాజాగారు. వారి స్థానములలో నియమింపబడినవారు శ్రీ టి. బాలయ్యగారు, శ్రీ గుర్రాజుగారు. అయితే జనరల్‌గా ఇటువంటి కమిటీలలో వేసినప్పుడు సభ్యులుగా ఉండడం బాగుంటుంది కాని రాజీనామా ఇవ్వడం నేను ఎప్రిషియేట్ చెయ్యను. ఇప్పటినుంచి పిటిషనులు తీసుకొని విచారించటం మొదలయినవి కొత్త పద్ధతి అమలు జరుపుదాము,

HALF-HOUR DEBATE RE: WITH-HOLDING OF D.A. TO EMPLOYEES IN P.W.D. WORKSHOP ETC., (NOT ADMITTED)

మిస్టర్ స్పీకర్:—శ్రీ బి. శ్రీరామమూర్తిగారు 'Half an hour discussion on question No 81 regarding withholling of D. A. to Employees' గురించి అడిగారు.

"I am to request that you may be pleased to permit a discussion for half-an-hour on the specific matter of urgent public importance, namely, withholding of D.A. to the employees of P.W.D. workshop, Electricity, Water Works and Highways Department arising out of the Question No. 81."

ఇది మామూలు విషయం. I am, therefore, not allowing this.

ANNOUNCEMENT RE· ELECTIONS TO THE COMMITTEES OF THE HOUSE

Mr. Speaker:— I am to announce to the House that the number of nominations received upto 3 p.m. on 13-8-58 for the Public Accounts, Estimates and Subordinate Legislation Committees has exceeded the number of vacancies to be filled.

Any candidate may withdraw if he so desires before 1-30 p.m. on Monday the 18th August 1958.

If there are no withdrawals by that time and date an election according to the principle of proportional representation by means of single transferable vote will be held between 10 a.m. and 1 p.m. on Thursday the 21st August 1958 in the Committee Room of the Assembly Buildings, Hyderabad.

I am also to announce to the House that the latest hour and date for receipt of nominations for the Committee of Privileges is 3 p.m. today (14-8-1958).

Time and date of withdrawal is 1-30 p.m. on 18-8-58.

If there are no withdrawals by that time and date, an election according to the principle of proportional representation by means of single transferable vote will also be held between 10 a.m. and 1 p.m. on Thursday the 21st August 1958 in the Committee Room of the Assembly Buildings, Hyderabad.

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE
ANDHRA PRADESH COMMERCIAL CROPS (ASSESSMENT) RULES, 1958

The Minister for Revenue (Sri K. Venkata Rao):—Mr. Speaker, Sir, I beg to lay on the table under Section 7 (2) of the Andhra Pradesh Commercial Crops (Assessment) Act, 1957, a copy of the Andhra Pradesh Commercial Crops (Assessment) Rules, 1958, published in the Rules Supplement to Part-II of the Andhra Pradesh Gazette dated 29-5-1958.

PRESENTATION OF THE THIRD REPORT OF THE PUBLIC ACCOUNTS COMMITTEE

Sri T. N. Venkatasubba Reddi (Thamballapalle):— Sir, I beg to present the Third Report of the Committee on Public Accounts for 1953-54 (2nd Half-Year and Audit Report, 1955 of the Government of Andhra

Mr. Speaker — Report presented.

GOVERNMENT BILLS

(a) THE OSMANIA UNIVERSITY REVISED CHARTER (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1958

The Minister for Education (Sri S. B. P. Pattabhi Rama Rao):— Mr. Speaker, Sir, I move:

"That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a First time."

Mr. Speaker:— Motion moved

Sri S. B. P. Pattabhi Rama Rao:—Sir, Honorary Members are aware that the Osmania University Bill, 1958 which is intended to replace the present Osmania University Charter has been introduced in the previous session of this House and referred to a Joint Select Committee. According to clause 48 of the Bill, Sir, the members of the existing bodies of the University will continue to function until the new bodies are constituted under the new Act or until their present term expires, whichever is later. Clause 31 of the Bill, however, ensures that all the University bodies should be reconstituted at or about the same time. The intention therefore is that the new bodies should be constituted under the new Act

after the Act comes into force and that the existing bodies should continue to function till the present term expires

The Vice-Chancellor, Osmania University, has brought to the notice of the Government that the term of office of the elected and nominated members of the Senate would expire on the 14th September, 1958, while that of the members of the University Council would expire on the 14th October, 1958, in the case of the nominated members on 27-8-1958 and 20-10-1958 in the case of elected members respectively. If the vacancies occurring in the Senate and the University Council are filled now under the provisions of the existing Charter, the new members will hold office for a period of two years This will result in postponing reconstitution of the Senate and the University Council for a period of two years even though the new Act replacing the present Charter would have to come into force very shortly. The intention, however, is that the University bodies should be constituted under the new Act as early as possible after the Act comes into force and that they should be reconstituted at or about the same time. With a view to give effect to this object, it is proposed to extend the term of office of the elected and nominated members of the Senate and the University Council upto 1st July, 1959 or such earlier date as the Government may notify, so as to give adequate time to the University authorities to enable them to complete all elections and nominations The Bill before you, Sir, is intended to give effect to the above proposals I therefore request the House to kindly accept the motion that the Bill be read a First time

శ్రీ సి హెచ్. రాజేశ్వరరావు (చొప్పదంటి)·—అధ్యక్షా, ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన బిల్లును జాయింటు సెలక్టు కమిటీకి పంపించడం జరిగింది. ఆ కమిటీవారు ఆ బిల్లు చర్చించి వారి నివేదికను అందజేసిన తరువాత ఒక సమ్మతమైన శాసనం తయారు చేయడానికి మనకు అవకాశం దొరుకుతుంది. ఈ లోపల యూనివర్సిటీ నిర్వహణలో ఆ ప కో ా లు కలుగకుండుటకుగాను యీ బిల్లును ప్రభుత్వంవారు తీసుకువచ్చారు. ఏ వాతావరణంలో ఉస్మానియా యూనివర్శిటీ బిల్లును. తీసికొనివచ్చుటకు ప్రభుత్వం అంగీకరించినది, ఏ వాగ్దానాలు మంత్రులు విద్యార్థులకిచ్చినది దృష్టియందుంచుకొని ప్రభుత్వంవారు ఒక సమగ్రమైన బిల్లును తయారు చేస్తారని ఆశిస్తున్నాను. ఈ సమావేశంలోనే ప్రతి శాసనము ఆమోదింపబడుతుందని అనుకున్నాను. కాని ఏదో విధమైన కాలయాపన జరుగుచున్నది. యూనివర్సిటీ చట్టం పాస్ అయినతరువాతనే ఎకడమిక్ కౌన్సిల్, సిండికేటు మొదలైనవాటికి ఎన్నికలు జరుగుతాయి. అంతవరకు యీ నాడున్న

పద్ధతే కొనసాగించవలసి వుంటుంది. ఈ ఫర్మానాను ప్రస్తుతం పొడగించకపోయి నట్లయితే పరిపాలనా నిర్వహణలో కొన్ని యిబ్బందులు కలుగవచ్చు. అందువల్ల యీ బిల్లు అవసరం. దీనిని యిప్పుడు ఆమోదించినప్పటికి త్వరలోనే సమగ్ర మైన యూనివర్సిటీ చట్టాన్ని ప్యాస్ చేయించాలని ప్రజా స్వామిక పద్ధతులలో ఉస్మానియా యూనివర్సిటీ నడిపించాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— (సత్తెనపల్లి) అధ్యక్షా. ఉస్మానియా యూనివర్శిటీకి సంబంధించిన సమగ్రమైన శాసనం తయారయ్యేలోపుగా ఉస్మానియా యూనివర్సిటీ పాలనకు సంబంధించి యిబ్బందులు లేకుండుటకుగాను యీ బిల్లును తీసికొని వచ్చారు. అంతవరకు ఇది ఆమోదార్హమే. ఉస్మానియా యూనివర్శిటీని ప్రజాస్వామిక మార్గాలలో నడపవలెననే ఉద్దేశ్యంతో మనం ఉన్నాము. అందుకు ప్రాతిపదికగా యిప్పటినుంచికూడా కొన్ని నూతన మార్గాలను త్రొక్కవలసి వున్నది. యూనివర్సిటీ విద్యావిధానంలోకూడ కొన్ని మార్పులు తీసుకొని రావలసి వున్నవి తెలంగాణా ప్రాంతం విద్యా విషయికంగా వెనుకబడిన ప్రాంతం మా గుంటూరు జిల్లాలో 11 కాలేజీలు వున్నవి. ఆ జిల్లాలో 26 లక్షల జనాభాకూడా ఉన్నది. అయితే తెలంగాణా ప్రాంతంలో యీ మధ్యనే జిల్లాకొక కాలేజి యేర్పాటుచేయడం జరిగింది. ఈ కాలేజీలన్నీ యూనివర్సిటీవారి అధికారంక్రింద ఉన్నట్లు తెలుస్తు న్నది. కాని ఆంధ్ర ప్రాంతంలో ఉన్న కాలేజీలు కొన్ని కమిటీలచేత, కొన్ని ప్రభుత్వంచేత నిర్వహింపబడుతున్నవి. కళాశాలలన్నీ యూనివర్సిటీవారి ఆధ్వర్యాన వుంటే వాటికి కొంత స్వతంత్రం వుంటుందని ప్రభుత్వం జోక్యం తగ్గుతుందని కొందరు మిత్రులు చెప్పారు. అదే మంచి విధానమైనట్లయితే ఆంధ్ర ప్రాంతం లోని కాలేజీలుకూడా ఆ యా విశ్వవిద్యాలయాల నిర్వహణక్రిందకు తెచ్చినట్లయితే బాగుంటుంది. నైజాంగారు యిచ్చిన ఫర్మానాన్ని అనుసరించి ఉస్మానియా యూనివర్సిటీ నడుస్తున్నది. ఈ ఫర్మానాను ఎగ్జిక్యూటివ్ఆర్డరు. దానిని యీనాడు యీ బిల్లుద్వారా మార్చటం అశాస్త్రీయ మంటున్నాను.

మిస్టరు స్పీకరు:—నైజాంగారు యిచ్చిన ఫర్మానాలు అన్నిటికి శాసనములకు వున్న అధికారమున్నది. ఫర్మానాలు, శాసనములు ఒక మోస్తరివి. యీ పరిస్థితు లలో ఉస్మానియా యూనివర్సిటీ ఛార్టరును యీ బిల్లుద్వారా ఎందుకు మార్చరాదో సరిగా చెప్పవలెనని గౌరవ సభ్యులను కోరుచున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నైజాంగారి ఫర్మానాలలో ఏవి ఎగ్జి క్యూటివ్ ఆర్డరులు, వేటిని శాసనములుగా పరిగణించాలి అనే విషయముపై సుప్రీము కోర్టువారుకూడా ఖచ్చితమైన అభిప్రాయములు యీయలేదు.

మిస్టరు స్పీకరు:—బహుశః మనం చూసుకుంటామని వదిలివేసి వుంటారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ ఫర్మానాకు లెజిస్లేషనుకు సంబంధంలేదని అనుకుంటాను. ఈ ఫర్మానా ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డరువలె వున్నది కాని శాసనమువలె లేదు. ఇటువంటి ఫర్మానాను ఒక బిల్లు రూపేణ సవరించటం అశాస్త్రీయం,

Sri S. B. P. Pattabhi Rama Rao:—Mr. Speaker, Sir, if this is an executive order, we would not have bothered the House. The Government would have straightaway issued an executive order and it would have been done like that. I have got this examined by our Legal Department and they gave the following note.

Under Article 245 of the Constitution, the Legislature of a State may make laws for the whole or any part of the State. In clause 3 of Article 246, the Legislature of a State has exclusive power to make laws for such State or any part thereof with respect to any of the matters enumerated in List II in the Seventh Schedule, i.e., the State List, and within that field the State Legislature has sovereign power unfettered by any law. The Charter is nothing more than a variety of law made by the former ruler of Hyderabad by virtue of the sovereign power vested in him for making laws. In exercise of that power, he used to issue firmans, regulations and charters. A Charter is usually issued where a law authorises the exercise of rights and power by a company, university or other corporate body and the legislative power is now vested in the State Legislature, and the State Legislature has plenary power to make, modify, alter or amend any law made by the previous ruler in so far as such law falls within the cognizance of a State Legislature under the Constitution. There is no constitutional or legal objection to amending the Charter while the question of revising the Charter by an Act of the Legislature is pending before the Legislature. Until the Legislature actually passes that Bill and it receives the assent of the Governor, the Charter will apply. The legislation now proposed is only an interim measure to obviate the need for conducting elections, etc., to various University bodies under the existing law in the intervening period before the Act replacing the Charter comes into force. It will take some time before the University Bill is considered by the Select Committee and the Legislature passes it into law and in the interval some legislation is necessary immediately to meet the situation. It is for that purpose the amending Bill has been introduced and it is perfectly in order.

Mr. Speaker:— I fully agree with the legal opinion obtained by the Government. Therefore, let us proceed.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య:—ఫర్మానాను బిల్లుతో సవరించరాదు, అని నేను మరల చెబుతున్నాను. విద్యా విషయంలో ప్రజాస్వామిక సిద్ధాంతాలు పాటించాలి.

Sri E. Ayyapu Reddi:— Sir, is the hon. Member speaking on the Education Bill, or in general?

***Mr.** Speaker*: — He is making irrelevant remarks. I cannot allow such irrelevant remarks.

శ్రీ వావిలాల గోపాలక్రిష్ణయ్య:—అధ్యక్షా, మీరు irrelevant అనితర్వాత అనేబదులు, మేము మాట్లాడేటప్పుడు, irrelevant అయితే అది బాగాలేదని అంటే చాలా బాగుంటుంది. కాని ఇప్పుడు నేను చెబుతున్నది relevant అవుతుంది. ఎందుకంటే ఒక చార్టరుకు బదులుఇంకో బిల్లు తీసుకురావటానికిప్రభుత్వం ఉద్దేశించి "ఆ బిల్లు తీసుకువస్తున్నాము కనుక ఇది ఆపండి" అని అంటున్నారు. ఈవిధంగా ఆపటమే కాదు, విద్యావిధానంలోకూడ మార్పు తీసుకురాబోతున్నారు. ఎట్టి మార్పులు లేకుండా, సామాన్యంగా ఉన్నటువంటి టైం ఎక్స్టెన్షన్‌కు సంబంధించిన అమెండ్‌మెంట్ బిల్లు కాదు ఇది. ఇది కేవలం టైం ఎక్స్టెన్షన్‌కు సంబంధించినదైతే ఆ పరిస్థితి వేరుగా ఉండేది. కాని ఇక్కడ ఆవిధంగాలేదు. "ఇదివరకు ఒక ఛార్టర్ పద్ధతిలో ఉన్నదానిని మార్చి డెమాక్రటిక్ సెటప్‌లో తీసుకురావటానికి మేము మరో బిల్లు తీసుకురాబోతున్నాము" అని చెప్పి ఆ బిల్లుకు యీ బిల్లుకు మధ్యఉన్న తేడాలో టైం ఎక్ స్టెన్షన్ అడుగుతున్నారు. స్టేటస్కో మెయిన్‌టెయిన్ చేయటానికి టైమ్ ఎక్స్టెన్షన్ కాదు వీరు అడుగుతున్నది. రేపు మార్పులు చేయటానికి టైం ఎక్స్టెన్షన్ అడుగుతున్నామన్నారు. ఈలోగా జరిగే మార్పు యీ సంవత్సరమంతా ఉంది. రేపు వచ్చే సెటప్‌లో రావలసిన మార్పులు ఈ ఇంటీరియం టైంలో ప్రభుత్వం చేసిఉంచకపోతే, తర్వాత మనం తీసుకువచ్చే డెమాక్రటిక్ సెటప్‌లో మార్పులు తీసుకురావటానికి సాధ్యంకాదు. కాబట్టి ప్రభుత్వం కొన్ని మార్పులు చేస్తున్నప్పుడు, నేను యీ విషయాలు మాట్లాడటం రిలవెంటే అవుతుంది. నేను మాట్లాడుతున్నది కన్‌సర్న్ పాయింటే అవుతుంది. "మేము కొత్తకొత్త మార్పులు తీసుకురాబోతున్నాము" అని ప్రభుత్వం వారు చెబుతున్నారు. అసలు మార్పులు ఏవీ తీసుకరావలసిన అవసరము లేకుండా యీ ఛార్టర్ విధానమే వున్నట్లయితే, నేను చెప్పేది irrelevant అవుతుంది. కాని ప్రభుత్వంవారు కొన్నిమార్పులు తీసుకురాబోతున్నారు. ఇదివరకు ఛార్టర్‌గా ఉన్నదానిని ఇప్పుడు లెజిస్లేషన్ చేస్తున్నామని చెప్పినప్పుడు, నేను ఈవిషయాలన్ని చెబితే, అది ఇరెలెవెంట్ అవుతుంది. కాని ప్రభుత్వం ఆవిధంగా చెప్పటంలేదు. అందువల్ల నేను ఇప్పుడు మాట్లాడుతున్నది రెలెవెంట్ అని మనవి చేస్తున్నాను. అందువల్ల

నేను సూచించిన పాయింట్స్ అన్నీ కన్సిడర్ చేసి గవర్నమెంటు బడ్జెటు తయారు చేసేటప్పుడు, ఆ విషయాలు తేల్చుకోవలసిన అవసరం ఉంటుందని చెబుతున్నాను. రేపు యాక్టు అమలుజరిగేలోగా, యీ చార్టర్ మూలకంగా నడుస్తున్న పద్ధతిలోనే మన బడ్జెటు పూర్తిగా రాబోతున్నది. ఇప్పుడు తొమ్మిది నెలలు టైము అడిగారు. ఈ తొమ్మిది నెలలలో మళ్ళీ కొత్త బడ్జెటు వస్తుంది. బడ్జెటు తయారుచేసే టైం వచ్చింది. ఆ ఎకౌంట్స్ ఏ ఏ విధంగా ఎడ్జెస్ చేయాలో ఆలోచించవలసిన సమయం ఇది కాబట్టి, దీనిని తొందరగా చేయాలని చెబుతూ, ఇప్పుడు ప్రభుత్వం తీసుకువచ్చినదానిని బలపరుస్తూ నేను ముగిస్తున్నాను.

మిస్టరు స్పీకర్.—ఇందులో కేవలం కొంత టైము పొడిగించటం మాత్రమే ఉన్నది. తాము మాట్లాడినదంతా ఎట్లా రిలవెంటో నాకు అర్థం కాలేదు. అయితే, మీకు ఇచ్చిన టైములో ఏదో మాట్లాడారు. ఇప్పుడు, టైము పొడిగించటమా లేదా అన్నది క్వశ్చను. సెనేటు, సిండికేట్ల కాన్స్టిట్యూషన్ గురించి బిల్లులో ఉన్నది దానిని సెలక్టుకమిటీకి పంపించటం జరిగింది. అక్కడ అన్ని విషయాలు వివరంగా చర్చించుకోవచ్చును. ఇప్పుడు కేవలం టైము పొడిగించటమా లేదా అన్నది క్వశ్చన్. అంతే.

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాద్-జనరల్):—అధ్యక్షా, గత అసెంబ్లీ సమావేశములో ప్రస్తుతము ఉన్నటువంటి ఉస్మానియా యునివర్సిటీ ఛార్టర్ను రిప్లేస్ చేస్తూ ఒక కాంప్రెహెన్సివ్ బిల్లు ప్రవేశపెట్టబడింది. ఆసందర్భంలో చాలా మంది గౌరవసభ్యులు "ఆ బిల్లులో చాలా లోపాలు ఉన్నవి; కౌన్సిల్ సిండికేట్ మరియు ఇతర కమిటీలు కాన్స్టిట్యూషన్ చేసే పద్ధతులు సక్రమంగా లేవు" అన్న అభిప్రాయాన్ని చెప్పటం జరిగింది, ఆ బిల్లు ప్రస్తుతము సెలక్టుకమిటీకి వెళ్ళింది. ఇప్పుడు యూనివర్సిటీ చార్టర్ ప్రకారంగా కౌన్సిల్, సెనేట్లయొక్క టైం ఎక్స్పైర్ అవుతుంది కాబట్టి, ఆ బిల్లును శాసనంగా చేసేంత వరకు యీ చార్టర్ను పొడిగిస్తూ తొమ్మిది మాసాలు గడువు కోరటం జరిగింది. తొమ్మిది మాసాలవరకు యీ చార్టర్ను పొడిగించటం జరిగింది, సెలక్టుకమిటీకి పంపించిన ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు చట్టముగ పాస్ చేయటానికి తొమ్మిది మాసాలు గడువు కోరటం జరిగింది. ఇప్పటి వరకు ఆ సెలక్టుకమిటీ మీట్ కాలేదు. ఈ తొమ్మిది మాసాల గడువులోగా యీ కాంప్రెహెన్సివ్ బిల్లు శాసనం అవటానికి ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకొని, యీ సిట్టింగ్స్ కావటంతోటే సెలక్టుకమిటీని పిలిపించి, వచ్చే నవంబర్ సిటింగ్లోనైనా అది యాక్టు అయ్యేందుకు ప్రయత్నంచేస్తే బాగుంటుందని తెలియ జేస్తున్నాను. బిల్లు యాక్టుగా మారినవెంటనే ఎలక్షన్ జరపటానికి కొన్ని రూల్సు తయారుచేయటం, నోటీసులు పంపించటం చేయవలసివున్నది, కాని ఆ బిల్లును

యాక్టుగా పాస్‌చేయటంలో ఏమాత్రం ఆలస్యం జరిగినా మళ్ళీ దీనికి ఇంకో అమెండ్ మెంట్ ప్రభుత్వం తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ బిల్లుపై ప్రభుత్వ పక్ష సభ్యులు కొన్ని విమర్శలు చేశారు. సెలక్టుకమిటీలో ఉన్న ప్రభుత్వపక్ష సభ్యులు తాము ఏవైతే విమర్శలు చేశారో, వాటిని దృష్టిలో పెట్టుకొని, సెలక్టుకమిటీ లెవెల్‌లో సరైన సవరణలు తీసుకువచ్చి, క్షుణ్ణంగా అన్ని విషయాలు చర్చించి త్వరలో ఫైనలైజ్ చేయటానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం తొందరగా ఆ బిల్లును యాక్టు చేయటానికి తగిన చర్యలు తీసుకొంటారని ఆశిస్తూ,దీనిని నేను బలపరుస్తున్నాను

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు:—అధ్యక్షా, దీనిపైన ముగ్గురు గౌరవ సభ్యులు మాట్లాడారు. ముగ్గురూ కూడ యీ బిల్లును సపోర్టు చేశారు. సంతోషము. రాజేశ్వరరావుగారు, నరసింహారావుగారు మాట్లాడుతూ "ఉస్మానియా యూనివర్సిటీ ఛార్టర్ బిల్లు యాక్టు అవటానికి చాలా ఆలస్యం అయిపోతున్నది, అది వెంటనే పూర్తి చేసిఉంటే బాగుండేది" అని చెప్పారు. వారికి కూడ తెలుసు, ఇందులోఉన్న కష్టాలు. ఎంతో కష్టపడి, త్వరలో యీ ఉస్మానియా యునివర్సిటీ బిల్లు యాక్టు చేయాలనే మా ఆశయము. కాని, దానిలో ఉన్నటువంటి సాధకబాధకాలు వారు గ్రహించే ఉంటారు. పోయిన అసెంబ్లీ మీటింగ్‌లో మనం అన్నీ క్షుణ్ణంగా డిస్కస్ చేశాము. అప్పుడు నేను విపులంగా వారికి జవాబు కూడ మనవి చేశాను. దానిని సెలక్టుకమిటీకి వేశాము. ఇంతలోకి కౌన్సిల్ వచ్చింది. ఒక్క అసెంబ్లీ సెలక్టు కమిటీ అయితే, యీపాటికే యీ బిల్లు యాక్టు అయిపోయిఉండేది. కాని, యీలోపల కౌన్సిలు రావటంవల్ల, కౌన్సిలు అలా ఉండగా, యీ బిల్లును యాక్టుగా చేయటానికి సాధ్యం కాదుగనుక, యీ బిల్లును కౌన్సిల్లో కూడ ఇంట్రడ్యూస్‌చేసి, అక్కడ డిస్కస్ అయిన తర్వాత సెలక్టుకమిటీకి వెళ్ళి, సెలక్టుకమిటీ స్టేజ్ పూర్తిఅయిన తర్వాత, దానిని మనము యాక్టుగా చేయవలసిఉంటుంది. అది ఎంత త్వరగా వీలైతే అంత త్వరలో పూర్తిచేయటానికి మేము ప్రయత్నము చేస్తున్నాము. ఈ సిటింగ్‌లోనే వీలైతే చేద్దామని మా అభిప్రాయము. కాని "తొందరగా అతి హేస్టీగా చేశారు; మాకు సఫిషియంట్‌గా టైం ఇవ్వలేదు; మేము సెలక్టు కమిటీలో బాగా డిస్కస్ చేయాలి; బాగా పరిశీలన చేయాలి; బాగా చదవాలి; దాని విషయాలు తెలుసుకోవాలి; ఒకేసారి యూనివర్సిటీ యాక్టు చేస్తున్నాము" అన్న అభిప్రాయాలు, డవుట్స్ క్రియేట్ చేయకుండా ఉండాలనే అభిప్రాయంతో మేము యీ టైము తీసుకోవలసివచ్చింది. ఇవాళో, రేపో బహుశా యీబిల్లు (ఉస్మానియా యునివర్సిటీ బిల్లు) కౌన్సిల్‌లో ఇంట్రడ్యూస్ చేయబడి, జాయింట్ సెలక్టుకమిటీకి వెళుతుంది. తర్వాత మళ్లీ సిటింగ్ వచ్చేలోపుగా మనం యీ

సెలక్ట్ కమిటీస్టేజి పూర్తిచేసుకొని, నెక్స్ట్ సిటింగ్లో యీ బిల్లు పాస్‌చేయించాలనే ఆశయంతో నేను ఉన్నాను. సభ్యులయొక్క సహకారం వుంటే అలా జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. అందుకే 'తొమ్మిదినెలలు' అని నేను మాక్సిమమ్‌పీరియడ్ పెట్టాను. తొమ్మిది నెలలు అన్నది మినిమం పీరియడ్ కాదు అని నేను మనవి చేస్తున్నాను. దీనిని ఇంకా తొందరగా పూర్తిచేయటానికి కొన్ని సాధకబాధకాలు ఉన్నాయి. ఎందుకంటే, గ్రాడ్యూయేట్స్ కాన్‌స్టిట్యూయన్సీ ఉన్నదనుకోండి. గ్రాడ్యూయేట్స్ కాన్‌స్టిట్యూయన్సీకి లిస్ట్స్ తయారుకావాలి. లిస్టులు తయారైన వెంటనే ఎలక్షన్ జరగాలి. ఇవన్నీ జరుపుకొనుటకు కొన్ని నెలలు పడతాయి. మేము తొందరగా చేసినట్లయితే మీరు సరిగాలేకుండా చేశారంటారు. అందుకోసము ఇది సరిచేయాలని ఉద్దేశముతోటి మేము యీ మేక్సిమం పీరియడ్ తీసుకొన్నాము. వెంటనే తొందరగా యీ యాక్టు ఫోర్స్ లోనికి తీసుకురావాలనే మా ఆశయము. ఆ ప్రకారంగా జరుగుతుందని నేను సభ్యులకు హామీ యిస్తున్నాను. తర్వాత, వావిలాల గోపాలకృష్ణయ్యగారు మాట్లాడారు. వారు మాట్లాడిన దానినిగురించి అధ్యక్షులే సెలవిచ్చారు. వారు ఎందుకోసం మాట్లాడారో నేను చెప్పనక్కరలేదు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు సర్వజ్ఞులు. వారు లీగల్ విషయాలు మొదలుకొని, మోరల్ విషయాల వరకు అన్ని విషయాలు మాట్లాడగలరు. వారికి నేను ఎక్కువ జవాబు చెప్పవలసిన అవసరము లేదు. ముఖ్యంగా వారు "వేరియస్ స్టేజెస్‌లో డిఫరెంట్ స్టాండర్స్ ఉన్నాయని, అవన్నీ సరిచేయాలని'' అన్నారు ఓవర్‌నైట్ కాదు డిఫరెంట్ స్టాండర్స్ ఉంటాయి; ఉండకతప్పదు. వెనుకబడిన ఏరియాస్‌లో డిఫరెంట్ స్టాండర్స్ ఉండక ఏమవుతాయి? మనం హైస్టాండర్డ్స్ పెడితే, ఎక్కువ ఫెయిల్యూర్స్ వస్తాయి. అలాగని 'లో' స్టాండర్డ్స్ ఇంకోచోట పెడితే చిక్కులు వస్తాయి. అందుకోసమే డిఫరెంట్‌స్టాండర్డ్స్‌లో డిఫరెంట్ పద్ధతులలోనే జాగ్రత్తగా చేసుకురావాలి. ఆ స్టాండర్డ్స్ రెయిజ్ చేయడానికి కూడ ప్రయత్నం చేయాలి దానికి సభ్యులయొక్క సహకారం కూడ కావాలి. రెండవ విషయం—"ఒకచోట కాలేజెస్ గవర్నమెంట్ జూరిస్‌డిక్షన్‌లో ఉన్నాయి; ఇంకోచోట యూనివర్సిటీ చార్జిలో ఉన్నాయి. అలా ఉండటం బాగాలేదేమో; అన్నీకూడ యూనివర్సిటీ చార్జిలోనే పెడితే బాగుంటుందేమో" అని వారు స్వీపింగ్ రిమార్క్ చేశారు. దానినికూడ మేము ప్రయత్నం చేస్తున్నాము "యూనివర్సిటీ కేర్‌లో ఉంచే కాలేజెస్ అన్నీ బాగుగా ఉంటాయి; గవర్నమెంట్ కేర్‌లో ఉంచే బాగుండవు" అని చెప్పటానికి సాధ్యమయ్యే విషయం కాదు. కొన్ని మేళ్లు అక్కడ ఉన్నాయి; కొన్ని మేళ్లు ఇక్కడ ఉన్నాయి. అంచేత అక్కడ ఉన్నవాటిని డిస్టర్బ్ చేయటానికి అవకాశము లేదు. ఇప్పుడు ఉన్నవి ఉన్నట్లుగానే ఉంచుదాము "ఇక్కడ ఉన్నవాటిని డిస్టర్బ్ చేయటం ఎందుకు,? అవి ఒక పద్ధతిలో నడుస్తున్నవి; తెలంగాణా పద్ధతులన్నీ మార్చేశారు అని అనకుండా, ఆ పద్ధతిలోనే నడిపించటం మంచిదేమో"నని అనుకొంటున్నాను.

గవర్నమెంట్ కాలేజెస్ అన్నీ యూనివర్సిటీలోనే పెడితే బాగుంటుంది అనే అభిప్రాయం వారు చెబుతున్నారు. నిన్న కౌన్సిల్‌లో ఒక సభ్యులు "ఎవరో ఒక యూనివర్సిటీ ప్రొఫెసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారని," రాద్ధాంతసిద్ధాంతం చేశారు. ముఖ్యమంత్రిగారు సరిగానే జవాబు చెప్పారు అనుకోండి. యూనివర్సిటీ ప్రొఫెసర్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినంత మాత్రమున గవర్నమెంటు రెస్పాన్సిబుల్.

Sri S. K. V. Krishnavatharam (Tadepalligudem—General):—ral):—Mr. Speaker, Sir, I want to know if what the Education Minister is saying is relevant?

Mr. Speaker:— Yes. It is perfectly relevant because it is a reply to Sri Varila Gopalakrishniah's statement.

Sri S. K. V. Krishnavatharam:—The honorary Speaker has held that what Sri Vavilala Gopalakrishnayya had said was irrelevant. In the light of the speech of the hon. Minister, what Mr. Gopalakrishnayya had said appears to be relevant now.

Sri S. B. P. Pattabhi Rama Rao:— It is relevant because I have to reply to him.

Mr. Speaker:— I have allowed it.

శ్రీ యస్. బి. పి పట్టాభి రామారావు:— కాబట్టి ఆ పరిస్థితులలో Transfers వగైరాలను గురించే discuss చేస్తూఉంటే Universities క్రింద ఉండే విషయాలను గురించివారు discuss చేసే పరిస్థితివచ్చి ప్రభుత్వం మీద responsibility fix చేసే పద్ధతిలో కౌన్సిలులో మాట్లాడారు. అలాంటప్పుడు అందులో ఎంత గ్రాంటు లభ్యమవుతుందో, ఎంత నష్టమవుతుందో నేను చెప్పలేను కాని, యూనివర్శిటీల యొక్క అటానమీని మనము touch చేయటానికి వీలులేదు. ఇప్పుడు ఉన్నపరిస్థితులలో అటు గవర్నమెంటు కాలేజీలలోను, గవర్నమెంటులోను ఉంటే ఉండవచ్చును. ఇప్పుడు అయితే ఇక్కడ ఇవి Universities లోఉంటాయి. దానికేమీ బాధ లేదు,

Mr. Speaker:— The question is

That the Bill be read a first time.

Sri S. B. P. Pattabhi Rama Rao:—So, you do not want me to say about the other points.

మిస్టరు స్పీకరు:— ఎందుకు? ఏమి అక్కరలేదు.

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు:—ఇప్పుడు ఈ గ్రాంట్లను గురించి ఏదో పక్షపాతం ఉన్నట్లుగా వారు మాట్లాడారుగదా!

మిస్టర్ స్పీకర్:— సరేచెప్పండి. Mr. Gopalakrishnayya has made it necessary for you to explain though he unnecessarily brought in all extra things.

శ్రీ యస్. బి. పి. పట్టాభి రామారావు:—గ్రాంట్ల విషయంలోకూడ విశ్వవిద్యాలయాలకు అన్నింటికి ఒక scale పెట్టి, ఈ ప్రకారమే యీ కొలత బద్దతో చేయాలి, అని చెబితే, అది సాధ్యముకానిపని. కొన్ని కొన్ని Universities లో కొన్ని particular courses ఉంటే ఉండవచ్చు. ఆ courses కు గ్రాంట్లు వేరుగా ఇవ్వవలసి వస్తుంది. ఇప్పుడు ఏదైనా క్రొత్త విశ్వ విద్యాలయము ఉంటే దానికి కొంత ఎక్కువగ సహాయము చేయకపోతే పాత విశ్వ విద్యాలయాలతో సమానముగ నిలబడటానికి సాధ్యంకాదు. ఇదికూడ ఆ విశ్వవిద్యాలయాల standard కు రావలసి ఉంటుంది గనుక వాటికి ఎంతెంత అయితే ఇవ్వవలసి ఉంటుందో అది అంతా జాగ్రత్తగ ఆలోచించి ఇవ్వవలసి ఉంటుంది. Osmania University విషయములో ప్రభుత్వ కళాశాలలను ప్రభుత్వంవారే నిర్వహిస్తూ ఉన్నారు గనుక ఆ కళాశాలలకుఖర్చు చేయవలసిన మొత్తము Block grant క్రింద ఆ యూనివర్శిటీద్వారానే distribute చేస్తున్నారు. లేకపోతే ఆ కళాశాలలలో పని చేయటానికి సాధ్యముకాదు. కాబట్టి ఈ విషయమును గురించి జాగ్రత్తగానే ఆలోచించి ఎవరెవరికి ఎంతెంత అవసరమో అదిఅంతాకూడ జాగ్రత్తగానే ఇస్తున్నారు. అందరి అవసరాలుకూడ తీర్చేటటువంటి పరిస్థితులలో ప్రభుత్వం లేదు. ప్రభుత్వమున్నకు ఎంతధనము అయితే ఉంటుందో అంతవరకుకూడ విశ్వవిద్యాలయాలకు ఇస్తున్నారనే సంగతి మనవిచేస్తూ యీ బిల్లుకు first reading ను పూర్తిచేయ వలసినదిగా కోరుతున్నాను.

Mr. Speaker:— The question is:

That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time."

The motion was adopted.

Sri S. B. P. Pattabhi Rama Rao:—Sir, I beg to move:

"That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a second time."

Mr. Speaker:— The question is:

"That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a second time."

The motion was adopted.

CLAUSE BY CLAUSE READING

Mr. Speaker:— The question is:

"That Clause 2 forms part of the Bill."

The motion was adopted.

Clause 2 was added to the Bill.

Mr. Speaker:— The question is:

"That Short title and Preamble forms part of the Bill."

The motion was adopted.

Short title and Preamble were added to the Bill.

Sri S. B. P. Pattabhi Rama Rao:—Sir, I beg to move:

"That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time."
law."

Mr. Speaker:— The question is:

"That the Osmania University Revised Charter (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a third time and passed into law."

The motion was adopted and the Bill was passed into law.

THE ANDHRA PAYMENT OF SALARIES AND REMOVAL OF DISQUALIFICATIONS (ANDHRA PRADESH SECOND AMENDMENT) BILL, 1958

SRI. K VENKATA RAO:—Sir, I beg to move.

That the Andhra Payment of Salaries and Removal of Disqualifications (Andhra Pradesh Second Amentment) Bill, 1958, be read a first time."

Mr. Speaker: — Motion moved.

శ్రీ కె. వెంకటరావు:—ఈబిల్లులో ఒకేఒక విషయం ఉన్నది. పాత చట్టంలో "That if the Minister occupies a house provided by the State Government free of rent etc" అని వున్నది. దీని మీద Auditor General గారు ఒక objection raise చేశారు. ఏమనిఅంటే, దీనిని furnished residence అని చెప్పి, అక్కడ ఉన్న విషయాలు అన్నీ యాక్టులో

పెట్టితేనే గాని ప్రభుత్వము చేసేచట్టము సరిగా అమలులోనికిరాదు అని objection పెట్టారు. ఆ objection meet చేయటానికి definition లో అన్ని విషయములు వ్రాశాము. అంతకంటే ఇందులో క్రొత్తగా ఏమీ add చేయలేదు. "House" means "furnished house" అని ఇదివరకే తెలిసింది. ఆ scale మీద "if the Minister occupies furnished house provided by the State Government free of rent" అని add చేయడము జరిగింది. ఇకపోతే మిగిలినవన్నీ కూడ consequential గా ఎప్పటికప్పుడు నీళ్లు, విద్యుచ్ఛక్తి supply చేయడాన్ని గురించి, తరువాత వారి servants' quarters, మొదలైన విషయము లన్నింటి గురించి వారు ఇదివరకే objection raise చేశారు. ఇప్పుడు ఆ objection meet చేయటానికి తీసుకుని వచ్చిన Bill ఇది. ఇదివరకు మనము అనుకున్నటువంటి scalesలో ఏవిధమైన differences ఇందులో లేవు. అందువల్ల యీ విషయము Non—Controversiel మాత్రమే గనుక దీనిని Pass చేయవలసిందిగా కోరుతున్నాను.

Sri K L NARASIMHA RAO (Yelandu-General.):— On Point of Order Sir, ఈ బిల్లు మాకు ఈ రోజుననే సప్లయి చేయబడింది. అంతే కాకుండ యీ బిల్లు గజెట్‌లో ప్రచురించడము ఈ నెల తొమ్మిదవ తేదీన జరిగింది. ఎసెంబ్లీరూల్సులోని 97వ రూలుప్రకారము నోటీసుయిచ్చిన ఏడురోజులు complete కానిదే (స్పీకరు ప్రత్యేకంగా అనుమతి ఇస్తే తప్ప) దీనిని ఇక్కడ ప్రవేశపెట్టడానికి వీలులేదు, అని ఉన్నది. Speaker గారు దీనికి ప్రత్యేక అనుమతి ఏమీ యివ్వలేదు అందువల్ల దీనిని introduce చేయటానికి అవకాశము కల్పించవద్దు అని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—నేను అనుమతిచ్చాను. ఇది మామూలుగా జరిగేవిషయమే కనుక నేను అనుమతి ఇవ్వడము జరిగింది.

శ్రీ కె. యల్. నరసింహారావు:—ఇదివరకు Speaker గారు సాధారణముగ special అనుమతులు ఇవ్వనుఅని అన్నారు గనుక నేను ఇప్పుడు యీ Point of Order ను raise చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—దీనికి స్పెషల్‌గా అనుమతి ఇచ్చాను అని చెప్పాను గదా! ఇక దీనిని గురించి ఏమీ మాట్లాడవద్దు. ఇది గాక ఇంక ఏదైనా విషయము ఉంటే చెప్పండి

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఇంకొక విషయము ఉన్నది. పైగా, ఇది Money Bill దీనికి గవర్నరుగారు అనుమతి ఇచ్చారా?

మిస్టర్ స్పీకర్:—ఇచ్చారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—దీనికి financial explanatory memorandum కూడ లేదు.

శ్రీ కె. వెంకటరావు:— ఉన్నది. ఇప్పుడు సభ్యులకుపంచిపెట్టారు.

మిస్టర్ స్పీకర్:—Financial Memorandum కూడ ఇచ్చారా?

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—దీనికి కాదండి.

శ్రీ కె. వెంకటరావు:—ఇందులో ఉన్న implication నేను మీకు మనవి చేశాను. క్రొత్తగా ఖర్చులు ఏవైనా ఉంటే అలాంటి అవసరము ఉంటుంది. లేవు గనుక ఇవ్వలేదు. మిగిలిన వాటికి ఇచ్చాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—క్రొత్తగా ఖర్చులు involve కానప్పుడు ప్రభుత్వము ఇప్పుడు ఈ బిల్లునుదితీసుకొని రావలసిన అవసరము ఏమిటి?

శ్రీ కె. వెంకటరావు:—Auditor-General గారు objection పెట్టారు. గనుక దానిని meet చేయటానికి యీబిల్లు తేవడము అవసరమైనది. ఇదివరకు pay చేస్తున్న మొత్తములేఇవి అన్నీ, Definition లోని wording లో తేడాలు ఉండడం వల్ల యీబిల్లుకు అవసరము ఏర్పడింది. ఇందులో ఒక్క రూపాయి తేడా కూడ లేదు. ఒక్క రూపాయి తేడా ఉన్నప్పటికిని, అది మీ దృష్టికి తీసుకొని రాకుండా బిల్లును తీసుకుని రావటానికి, Pay చేయటానికి మీ అనుమతి లేనిదే, వీలుకాదు. ఇందులో అలాంటిది ఏమీ లేదు. Definition గురించిన interpretation సరీగా అర్థం చేసుకోటానికి, వానిని satisfy చేయటానికి యీ బిల్లును తీసుకుని రావలసి వచ్చింది. Auditor—General Outside Provincial Government Servant గనుక మనము చేసే ఆర్డర్లు వారు చట్టముద్వారా తప్పితే వారు పాటించరు. అందు వల్ల మీయొక్క అనుమతి కొరకు ఈ బిల్లును తేవడము జరిగింది. అంతేకాని, ఇందును గురించి క్రొత్తఖర్చు ఏమీలేదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—Mr. Speaker Sir, ఈ బిల్లును ఇక్కడ సభ ఎదుటకు ప్రభుత్వం తెచ్చినప్పుడు, ఇందులో మంత్రులు, స్పీకరు, కౌన్సిలు చైర్మను occupy చేసిన ఇళ్ళకు సంబంధించిన ఖర్చును గురించి ఉన్నది. దానికే యీ బిల్లు తెచ్చారు. అయితే Salary

Bill కు amendment రూపములో దీనిని తెచ్చారు. అసలు Main Act లో నెలకు 250 రూపాయలు గాని, లేకపోతే ఒక ఇల్లుగాని ఇవ్వాలని ఉన్నది. అయితే ఈరోజున మంత్రులయినవారు ఏఏ ఇళ్ళలో అయితే ఉంటున్నారో, ఆ ఇళ్ళకు definition లో "House" అంటే "furnished House" అని add చేసి బిల్లు తెచ్చారు. "furnished House" అంటే అందులో కుర్చీలు, మేజాలు వగైరాలు, అన్నీ ఈ definition లోనికి వస్తాయి అన్నమాట. అంతేకాకుండ ఇంటి అద్దె క్రింద 250 రూపాయలు ప్రభుత్వం ఇవ్వటానికి ఒక యాక్టు ఉన్నది దానికి మించి pay చేయవలసిన అవసరముకూడ యీ బిల్లు ద్వారా ఏర్పడుతున్నది. అలాంటప్పుడు యీ బిల్లును గురించి మనము జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరము ఉన్నదని నేను అనుకుంటున్నాను—ఏమిటంటే, ఒక మంత్రికి ఇంటి అద్దె క్రింద 250 రూపాయలు ఇచ్చే నిర్ణయము జరిగింది. అయితే వారు ఏ యిల్లు అయితే తీసుకొంటారో దానికి ప్రభుత్వం అద్దె ఇస్తున్నప్పుడు అంతవరకు ఇవ్వటానికి మాత్రమే తగిన ఇల్లు తీసుకోవాలి అనే అర్థము ఆ definition లో ఉంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. దీనినిగురించి మనం ఆలోచించవలసినఅవసరం ఉన్నదని నేను అనుకుంటున్నాను. Minister గారికి యింటి అద్దెక్రింద 250 రూపాయాలు యివ్వవలెనని నిర్ణయం అయినది. కాబట్టి గవర్నమెంటు అద్దె యిస్తున్నప్పుడు 250 రూపాయలు యివ్వటానికి యోగ్యమైన యింటిని మాత్రమే వారు తీసుకోవాలి అనే అర్థ దానిలో ఉంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను, ఈ నాడు మినిష్టరుగారు తీసుకుంటుంన్న ఇళ్ళకు చాల అధికంగా వ్యయం చేయవలసిన అవసరం వస్తోంది.

మిస్టర్ స్పీకర్:—Section 3 of the Original Act లో "But the house rent allonwonce shall not be paid to any Minister if he occupies a house provided by the State Government free of rent''. అని ఉన్నది కనుక దానిని గురించి చెప్పండి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—A House by the Government అని ఉన్నదనుకోండి. అయితే 250 రూపాయలకు ఆ యింటిని తీసుకొని Minister కు యివ్వడంలో ఉద్దేశ్యం ఏమిటంటే ఎవరికైతే Government supply చేస్తుందో ఆ యిల్లు దాదాపు 250 రూపాయలకు మించకుండా అద్దె అయ్యేదిగానే ఉండవలెనని నేను అభిప్రాయ పడుతున్నాను.

మిస్టర్ స్పీకర్:—ఆ మాట అందులో లేదు. ఎక్కువే యిస్తున్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—కొత్తగా Explanation లో ఇంకొకటి తీసుకొచ్చారు. Water tax, Electricity వగైరాలన్నీ గవర్నమెంటే భరించాలి అని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్:—ఇదివరకు భరిస్తున్నదే.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఇదివరకు భరిస్తున్నదే. అంటే మన చేతులలో ఉన్నది కాబట్టి యిస్తూవచ్చాము ఎవరికైనా అద్దెకుయిస్తే Water tax గాని. Electricity గాని అద్దెకున్నవాడు భరిస్తాడుగాని యింటి Owner భరించడం అనేది ఎక్కడా సాంప్రదాయంకాదు. ఈవేళ Ministers ఏ Bungalows లో అయితే ఉంటున్నారో ఆ Bungalows లో పెద్ద పెద్ద Gardens ఉన్నాయి. ఆ Gardens maintenance కొరకు నేను నిన్న Budget చూస్తే 3,700 రూపాయలు yearly అవుతోంది. ఇట్లాంటి ఖర్చులు అనేకం ఉన్నాయి. Furnished houses ఉన్నపుడు దానిలో Door curtains, Window curtains ఇట్లాంటివన్నీ మన తరఫున చేర్చవలసి ఉంటుంది. ఒకఇల్లు అద్దెకుఇవ్వటం అంటే ఆ ఇంటికి అవసరమైన ఏర్పాట్లన్నీ అద్దెకు పుచ్చుకున్నవాడే చేసుకోవలసి ఉంటుంది. ఏవైన Permanent సౌకర్యాలు repairs, చేర్పులు, కూర్పులు ఉంటే వాటినిమాత్రం Owner చేయడం సాధ్యమవుతుంది. మంత్రులు 1000 రూపాయలు జీతంతీసుకొంటున్నారు. ఇది చాలకొద్దిగానే కనపడుతున్నది. అది కాంగ్రెసు తీర్మానాలకేవిరుద్ధం. అయినప్పటికి 1000 రూపాయలుజీతం తీసుకుంటున్నారు 250 రూపాయలుమాత్రం యింటిఅద్దెగా తీసుకుంటునట్లు Act లో కనబడుతుంది. కాని actual గా వాళ్ళు ఉంటున్న యింటిమీద expences లెక్క వేసినట్లయితే దాదాపు నెలకు 1000 రూపాయలు యింటికే అవుతున్నది. నిన్న మంత్రుల T. As. D. As. విషయం తీసుకున్నపుడు ఒక్కొక్క మంత్రికి అందరు కాకపోయినా maximum 8000. అవుతుంది. ఒక్కొక్క మంత్రికే....

మిస్టర్ స్పీకర్:—నిన్నటి విషయం మళ్ళా తీసుకురావద్దు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—దీనిలో నిన్నటివి, మొన్నటివి అన్నీ వస్తూ ఉంటాయి.

మిస్టర్ స్పీకర్:—ఇంటిని గురించి మాట్లాడండి.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఇంటివి గురించి మాట్లాడాల్సి వచ్చినపుడు ....

మిస్టర్ స్పీకర్:—లేకపోతే కూర్చోండి. ఇదంతా మీయిష్టమా ఏమిటి? Allowances గురించి దానిని గురించి మాట్లాడ కూడదు. నేను Irrelevant అని ruling ఇచ్చాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఏమిటి irrelevant? Ministers salaries కు సంబంధించిన బిల్లుయిది. దానిలో ఒక amendment ఉన్నది.

మిస్టర్ స్పీకర్—Travelling Allowances గురించి మాట్లాడుతున్నారు. అది కూడదన్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—వారు ఏఏ సౌకర్యాలు పొందుతున్నారో దానిని గురించి మాట్లాడే సర్వాధికారం నాకు ఉన్నదని నేను అనుకుంటువున్నాను. వాళ్ళవల్ల State Ecxhequer కు ఎంత ఖర్చు అవుతున్నది అనే దానిని గురించి చెప్పే అవసరం కూడా నాకు ఉన్నదనే అనుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్:—లేదు మీకు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఇతరత్ర వాళ్ళు తీసుకుంటున్న డబ్బుకూడా కలిపి చూచినప్పుడు దాదాపు 3, 4 వేలరూపాయలు తీసుకుంటున్నట్లుగా లెక్కలు కనపడుతున్నాయి. లెక్కలు వివరంగా చెప్పవద్దు అని స్పీకరుగారు అంటున్నారుకాబట్టి నేను దాంట్లోకి పోవడంలేదు.

మిస్టర్ స్పీకర్:—వద్దన్నకొద్ది మాట్లాడ వద్దు. "ఇంటి విషయం, దొడ్డి విషయం, garden విషయం, servants విషయం, water supply, electricity supply గురించి నేను మాట్లాడుతాను; నాకు హక్కుఉన్నది" అనడం మంచిది కాదు. I have to tell you please sit down I am not going to allow you Don't take advantage of my indulgence. I must be strict in these matters

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—ఒక సమస్య వచ్చినపుడు....

మిస్టర్ స్పీకరు:—వద్దన్న తరువాత మళ్ళా ఎందుకు మాట్లాడుతారు?

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—మీరునన్ను మాట్లాడనివ్వడంలేదు. కాబట్టి నేను అది న్యాయం అనుకోవడంలేదు. కాబట్టి నేను మాట్లాడకుండా కూర్చుంటాను.

మిస్టర్ స్పీకరు:—Thank you. బెదిరిస్తే నేను ఎంత మాత్రం వినేవాణ్ణి కాదు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—మీకు అధికారం ఉన్నది కదా అని ఇష్టం వచ్చినట్లు అంటే ఏట్లా?

మిస్టరు స్పీకరు:—ఢిల్లీకి వెళ్ళడం, కాశ్మీరు వెళ్ళడం వంటి విషయాల వంటివన్నీ పనికిరావు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు:—కాశ్మీరు, ఢిల్లీ కాదు. ఒక మినిష్టరువల్ల State Exchequre కు ఎంత ఖర్చు అవుతున్నది? ఆయన యింటి విషయం ఆలోచిస్తున్నపుడు అది తప్పకుండా చర్చించవలసిన అవసరం ఏర్పడుతుంది.

మిస్టర్ స్పీకర్:—ఇంటిమటుకే యివ్వాళ మాట్లాడితే మాట్లాడండి లేకపోతే కూర్చోండి నే నేమి వద్దనను. మీ యిష్టం. ఎవరిని కూడా కూర్చోమని అనను. నేను వద్దన్న తరువాత కూర్చుంటానంటే నా objection లేదు. You will please confine yourself to this and go on. I have given a ruling.

శ్రీ పి. నరసింగరావు:—అధ్యక్షా. Payment. Salaries, allowances కు సంబంధించి ఒక బిల్లు ఉన్నది. దానికి ఒక సవరణ వస్తున్నది. మంత్రులకు కొన్ని సౌకర్యాలు ఆ బిల్లుద్వారా కల్పించబడినాయి. ఆ సౌకర్యాలు తక్కువ ఉన్నాయి, ఎక్కువ చేయాలని అంటున్నారు. ఈ సందర్భంలో యిదివరకు ఉన్న సౌకర్యాలుఎక్కువ ఉన్నాయా? తక్కువ ఉన్నాయా? ఇప్పుడివి చేయడం న్యాయమా? అన్యాయమా? అనే దానిని గురించి మాట్లాడే సందర్భంలో ఆ విషయాలన్నీ కనీసం.... ....

మిస్టరు స్పీకరు:—ఇవ్వాళ మళ్లీ Travelling allowances గురించి కూడ మాట్లాడుతున్నారు. అందువల్లనే allow చేయను.

శ్రీ పి. నరసింగరావు:— బిల్లుకు సంబంధించి కొన్ని emoluments ఉన్నాయి. కొన్ని సౌకర్యాలు కల్పించబడినాయి. ఆ సౌకర్యాలు యింకా ఎక్కువ చేస్తున్నారు. ఇదివరకు ఉన్న సౌకర్యమే ఎక్కువ ఉన్నది. కాబట్టి ఈ సౌకర్యంఎక్కువ చేయడం సమంజసం కాదు అని ....

మిస్టరు స్పీకరు:— ఇంటి సంబంధం తప్ప Travelling allowances లోకి పోనివ్వను. If you like you can go on

శ్రీ పి. నరసింగరావు:— దీనికి దానికి రెండింటికి కలిపే యిస్తారుకదా?

మిస్టరు స్పీకరు:—సంబంధంలేదు అని నేను చెప్పాను. ఎక్కడో finalty ఉండాలికదా? Travelling allowances లోకి పోకూడదని నేను చెప్పాను.

శ్రీ పి. నరసింగరావు:—ఇంటి అద్దె గురించే మాట్లాడు తున్నాను. ఇందులో 250 రూపాయలు యింటి అద్దెఅయినా లేక Government యిల్లు అయినా యివ్వవచ్చు అని ఉన్నది. Government యిల్లు యిచ్చినప్పుడు ఆ యింటికి maintenance ఖర్చులు, garden ఖర్చులు, electricity ఖర్చులు మొదలైన వన్నీ ఎవరు భరించుకోవాలి అనే విషయం వచ్చినది. ఆ విషయంలో అనుమానం వచ్చినది కాబట్టి ఈ సవరణ వేరే బిల్లుద్వారా తీసుకురావడం జరుగుతోంది. దీనిలో మంత్రులు ఉండే buildings లో garden maintenance, electricity maintenance, కాపలా, యింకా యితర ఖర్చులు వస్తాయి. ఈ ఖర్చులన్నీ కలుపుకుంటే 250 రూపాయలకు బదులు ఏ వెయ్యి రూపాయలో, యింకా కొన్ని కొన్ని building లకు green land వంటి వాటికి ప్రతినెల 1500 రూపాయలు 2000 రూపాయలు ఖర్చు అయినా కావచ్చు. అటువంటప్పుడు మొత్తం యింత ఖర్చు యివ్వడం సమంజసమా అనే విషయం వస్తుంది. ఇప్పుడు రెండు ముఖ్యమైన విషయాలు ఉన్నాయి. government buildings ఉన్నప్పుడు మంత్రులు ఉండ డానికి allot చేయడం ఒకటి, ప్రభుత్వానికి స్వంత buildings లేక పోయినప్పుడు private వాళ్ళ దగ్గరనుంచి 500కో, 600కో తీసుకుని యివ్వడం అనేది రెండవ విషయం. అయితే ఈ బిల్లులో government buildings లేక పోయినట్లయితే 250 రూపాయలు అద్దెయివ్వాలని ఉన్నదిగాని 500కో, 600కో, వేరే యిళ్ళు తీసుకుని Ministers కు యివ్వాలని ఎక్కడా లేదు. కాని ఇక్కడ ఆ విధంగా జరుగు తున్నది. ఇప్పుడు మంత్రులు ఉన్న buildings అన్నీ government buildings కావు. కొన్ని private వాళ్ళ దగ్గరనుంచి కూడ తీసుకున్నారు. అయితే యిటువంటి private buildings ఎన్ని ఉన్నాయి ? వాటికి మీరు ప్రతినెల ఎంత అద్దె pay చేస్తున్నారు. ఆ information కూడా మాకు అందజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఆవిధంగా తీసుకున్నట్లయితే కేవలం 250 రూపాయల అద్దెగల యిండ్లను మాత్రమే తీసుకునే అవకాశం ఉంటుంది. గాని అంతకుమించి అద్దెగల ఇళ్ళను తీసుకోడానికి వీలుఉండదని నేను సవినయంగా మనవి చేయదలచుకున్నాను. అదేవిధంగా కరువు భత్యం విషయం వచ్చినప్పుడు. చిన్నచిన్న ఉద్యోగులకు యివ్వవలసి వచ్చేటప్పటికి డబ్బులేదనే సాకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు అంటుంది. కాని తమకు సంబంధించిన విషయం వచ్చేటప్పటికి 11 మంది 12 మంది మంత్రుల కొరకే గదా అని ఈ విధంగా ప్రత్యేక బిల్లులు తీసుకొచ్చి exchequer మీద extra burden వేయడం సమంజసం కాదు కాబట్టి ఈ బిల్లును విరమించు కోవాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి (కనిగిరి):—అధ్యక్షా, మన ప్రభుత్వం తెచ్చిన సవరణ బిల్లులోని Objects and reasons లో అసలు విషయాన్ని సక్రమంగా తెలియ పర్చలేదు. అది ముందుగా మనవి చేస్తున్నాను. Original Act లో House rent

క్రింద 250 రూపాయలుగాని లేక free quarter గాని ఇవ్వాలని ఉన్నది. దాని అర్థం ఏమంటే 250 రూపాయల rent వచ్చే ప్రభుత్వ బిల్డింగును ఉచితంగా ఇవ్వాలని అంతేగాని 1000 లేక 1500 రూపాయల అద్దె వచ్చే పెద్దపెద్ద భవనాలను మంత్రులు occupy చేసి, అది free quarter అని చెప్పడం Original Act కే పూర్తిగా విరుద్ధమని నా అభిప్రాయం. మంత్రుల status కు తగినట్లుగా 250 రూపాయలు అద్దె వచ్చే ఇల్లు అయితే సరిపోతుంది. లేకపోతే ప్రభుత్వం మంత్రిగారికి రూ॥లు 250 చెల్లిస్తుంది. పెద్ద పెద్ద భవనాలు తీసి వాటికి 10 లేక 15 వందల అద్దెఇస్తూ మంత్రులకు ఇవ్వడమనేది చాలా హాస్యాస్పదమైన విషయం. ఇప్పుడున్న discripancy ని తొలగించాలంటే 1000 రూపాయల అద్దెగల బిల్డింగు అయినా ఆక్షేపణ లేని విధంగా సవరణ తెచ్చారు. ఇదివరకు 250 రూపాయలు అనేది ఉన్నది ఆచరిస్తున్నాము. ఇప్పుడు దీనికే legal sanction కోసం తీసుకువచ్చారు. ఇది సమంజసమైనది కాదు. Original Act లో ఉన్న ప్రకారం రూ॥ 250 డబ్బురూపంలో గాని, లేదా దానికి సమానమైన ప్రభుత్వ ఇల్లుగాని తీసుకొంటే బాగుంటుంది. ఇక్కడ రూ॥లు 250 అని పెట్టడం ద్వారా మొత్తానికే మోసం వచ్చింది. పెద్దఇల్లు తీసుకున్నా దాని maintenance charges, electricity, furniture, gardens బాగుచేయడానికి peons కు జీతాలు వీటన్నింటికీ కలిపి free Quarter అనే పద్ధతిలో legal sanction తీసికొంటున్నారు. అట్లా చేసేకంటే ఇంటికిగాను 250 రూపాయలు అనేది తీసేసి మంత్రులకు కావలసిన ఇల్లు ఎంత బాడుగకైనా రేప తీసుకున్నారంటే ప్రజలు అర్థం చేసుకోడానికి వీలుంటుంది. ఒక వైపు H R A 250/- అని చెప్పి, రెండవ వైపున ఇంటికి 10 వందలు 15 వందలు బాడుగ ఇస్తున్నారు. ఇది చాలా హాస్యాస్పదమైన విషయం. 250 రూపాయలు H R A అని చట్టంలో ఉన్నది కాబట్టి houses కూ, maintenance కు peonsకూ అంతాకలిపి 250/- రూ॥లకు మించకుండా ఖర్చు చేసుకోవాలి ఒకవేళ ఎక్కువ ఖర్చు అయినట్లయితే మంత్రిగారు స్వంతంగా చెల్లించే పద్ధతిలో ఉంటే దానికి సరైన అర్థం వస్తుంది. పోని రూ॥లు 250 అని పెట్టకుండా మంత్రిగారి హోదాకు తగిన ఇల్లు తీసుకుంటారు అని పెట్టినట్లయితే ఆ విషయం అందరికీ అర్థమవుతుంది అప్పుడే ప్రభుత్వం free Quarter ఇవ్వలేని పక్షంలో ఎంత ఖర్చుపెట్టి అయినా ఇల్లు తీసుకొని ఇవ్వవచ్చు. ఇంత అనే నిర్దేశం ఏమీలేదు. కాని ఇప్పుడు చేసే పనిమాత్రం 250/- అని ఉన్న సెక్షనుకు పూర్తిగా విరుద్ధమైనదని మనవి చేస్తున్నాను రూ॥ 250/- అనేది అసలు విషయాన్ని పూర్తిగా మరుగు పరుస్తున్నది. House rent క్రింద ఎంత వారు కొంటున్నారో సరిగా తేలకుండా ఉన్నది. తీసుకుంటే 250/- ఖచ్చితంగా తీసుకోవాలి, లేకపోతే ఆ వాక్యం తీసేసి 1000 అయినా 1500 అయినా వారికి కావలసిన ఇల్లు తీసుకోవాలి అని పెట్టుకోండి.

లేకపోతే 250 రూపాయలు అని ఉండగా రూ॥ 1000 అద్దెగల ఇంటిలో ఉండడం ఏమి న్యాయం ?

శ్రీ కె. వెంకటరావు:—దానికి నేను సమాధానం చెబుతాను. వారు ఉప న్యాసానికి ఉపక్రమించి 5 నిమిషములైనా ఆ ఒక్క point మీదే మాట్లాడు తున్నారు. రెండవ విషయం ఏమీ ఎత్తుకో లేదు. ఒకసారి చెబితే నాకు అర్థం కాదేమోనని వారు బాధపడ నక్కరలేదు.

Mr Speaker — I am allowing him free speech for ten minutes Please do not interrupt him.

చెప్పనివ్వండి, ఇందులో ప్రభుత్వం సొమ్ము ఏమిపోయింది? మీరు ఆ ఒక్క పాయింటుకే సమాధానం చెబుతారు, అంతేకదా! నేనువారికి 10 నిమిషాలు ఇచ్చాను. వారిని interrupt చేయకుండా మాట్లాడనివ్వండి.

జి. యల్లమందారెడ్డి:—అందులో ప్రభుత్వం సొమ్ము పోయేదేమీ లేదు. పోయేది ప్రజల సొమ్ము. ఇప్పుడు N. G. Os. కు Quarters ను ఇస్తున్నారు. H. R. A. basic pay లో 10%. రెండూ కలిపి వారి జీతాలనుంచి immediate గా deduct చేసుకొనేదాకా ప్రభుత్వానికి నిద్రపట్టదు. ప్రభుత్వమునకు రావలసిన డబ్బు జాగ్రతగా వసూలు చేస్తున్నారు. అదేవిధమైన జాగ్రత్త మంత్రులనుంచి రాబట్టడానికికూడా ఉండాలని మనవి చేస్తున్నాను. ఇప్పుడు డబ్బు ఎంతమిగిలింది అనే సమస్య కాదు. మంత్రులు ఆదర్శంగా ఉండాలంటే ఎక్కువ ఖర్చుచేయడం, దానిని adjust చేసుకోవడం అనేపద్ధతి ఉండకూడదు. మనం సరిగా ప్రవర్తించి, ప్రభుత్వానికి రావలసిన డబ్బు జాగ్రత్తగా రాబట్టుకొంటే క్రింది ఉద్యోగస్థులకు చెప్ప డానికి కూడా సబబుగా ఉంటుంది. ప్రజలు 'ఇది సరిగానే ఉంది' అని అర్థం చేసుకోడానికి వీలుంటుంది. 'ఊరందరికీ ఒక పద్ధతి, నా దగ్గరకు వచ్చేటప్పటికి ఇంకొక పద్ధతి' అనడం మంచికాదు. N. G. O. లకు ఒక రూపాయిచొప్పున పెంచితే మొత్తం కొన్నికోట్లు అవుతుంది. మంత్రులకు 10 రూపాయలు పెంచినా కొద్ది మొత్తమే అవుతుంది, అని చెప్పడం సరికాదు. ఇది Principle కు సంబంధించిన విషయం. ఖర్చుచేయడం, adjust చేయడం అనేపద్ధతి మంచిది కాదు, కాబట్టి దీనిని ఉపసంహరించు కోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. సత్యనారాయణరాజు(వీపురుపల్లి-జనరల్) :— అధ్యక్షా, మంత్రు లకు ఉచితంగా బిల్డింగు లివ్వడం అనేవిషయమై కర్నూలులో ఉన్నప్పటినుంచీకూడా పేచీ వస్తూనే ఉన్నది. మంత్రుల కిచ్చేవి ప్రభుత్వం యొక్క భవనాలు అయితే

మాకు ఏమీ అభ్యంతరంలేదు. కాని, 30, 40 లేక 50 వేలకయినా private buildings తీసుకొని మంత్రులకు ఇవ్వడం జరుగుతున్నది. మేము ఇదివరకు కూడా ఈ విషయంలో అభ్యంతరం పెట్టాము. ఇల్లు అద్దెకు తీసుకొని ఇంకా దాని మీద ఖర్చుచేయడం మంచిదికాదు. Sanitation fittings కోసం ఖర్చుచేసి నట్లయితే వృధాఅయిపోతుందని కూడా కర్నూలులో ఉండగా చెప్పినాము. అయితే ఇల్లు కాళీచేసే టప్పుడు ఆ fittings అన్ని తీసేస్తామన్నారు. అయితే అందుకు charges ఎంతఅవుతాయి? తీసేసిన తరువాత వాటి విలువ ఎంత ఉంటుంది? ఎంతదుబారా అవుతుందో ఆలోచించండి. Free quarters అంటే ప్రభుత్వ బిల్డింగు ఉంటే ఇవ్వడానికి మాకు ఏమీ అభ్యంతరంలేదు. కాని, ప్రత్యేకంగా అద్దెకు బిల్డింగు తీసుకొని, దానిమీద వేలకువేలు ఖర్చుచేయడ మంటే ప్రభుత్వానికి చాలా ఖర్చు అవుతుంది. ఈ పద్ధతికి మేము అభ్యంతరం పెడుతున్నాము. ప్రభుత్వ బిల్డింగ్సు అయితే అవి ఎంత విలువ అయిన వైనప్పటికీ, వాటి maintenance కు ఎంత ఖర్చు అయినప్పటికీ gardens మీద, sanitation కొరకూ ఖర్చుచేయడానికి అభ్యంతరం వుండదు. కాని ప్రభుత్వ బిల్డింగు తీసుకొని 20, 30 వేలు ఖర్చుపెట్టి మళ్లా ఖాళీచేసినపుడు ఆ fittings తీసేసు కొంటామంటే ప్రభుత్వానికి నగం ఖర్చు కూడారాదు. అటువంటి ఖర్చులు తగ్గించాలని ప్రభుత్వానికి విన్నవించు కొంటున్నాను. ఇంతకంటే మంత్రిగారికి 250/- రూపాయలు ఇవ్వడమే మంచిది. వీరుకూడా మిగిలిన ఆఫీసరులందరి వలెనే 250/- రూ॥ లతో ఇల్లుతీసుకొని ఉంటారు. అంతేకాని యీ దుబారా ఖర్చులను మేము సహించము, అభ్యంతరం పెడుతున్నాము.

శ్రీ జి. నాగేశ్వరరావు:—(రాజోలు-రిజర్వుడ్) అధ్యక్షా, మంత్రిగారికి బిల్డింగు విషయంలో 250/- రూపాయలు అయితే సరిపోయేది. కాని దాని maintenance, furniture, gardens పెంపకం ఇవన్నీ కావాలంటే 250/- రూపాయిలు చాలవు. ఇప్పుడు తెచ్చిన బిల్లువల్ల 250 కంటె ఎంతైనా ఎక్కువ ఖర్చుచేయడానికి అవకాశం కలుగుతున్నది. A. G. ఏదో Objection పెట్టాడనే నెపంతీసుకొని, limit లేకుండా ఖర్చు చేసేవిధానాన్ని ప్రభుత్వం అవలంబిస్తున్నది. అంతేకాని, ఆ ఖర్చును minimise చేసుకొనే ఉద్దేశం ప్రభుత్వాని కున్నట్లు కనిపించదు. ఒక ప్రక్కన పొదుపు ఉద్యమం పేరిట చిన్న ఉద్యోగుల జీతాలను తగ్గించడం, కొంతమందిని ఉద్యోగాలనుంచి తీసేయడం జరుగుతున్నది. కాని వీరి సమస్య వచ్చేటప్పటికి పొదుపు ఉద్యమం కూడా దృష్టిలోలేదు. కేవలం వారి సౌకర్యాలకోసం, దర్జాకోసం ఎన్నో వేల రూపాయలు ఖర్చుచేయ బోతున్నారు. ఇందుకు ఈ బిల్లు pass చేయించు కోవాలని ఆలోచిస్తున్నారు. చిన్న ఉద్యోగుల విషయంలో అవలంబించిన పొదుపు దృక్పధాన్నే మంత్రుల విషయంలో కూడా పాటించాలని మనవి చేస్తున్నాను. 250/- రూపాయలలోనే సరిపెట్టుకోవాలి తప్ప limit లేకుండా

వేలకొలది రూపాయలను దుర్వినియోగం చేయకూడదు. మంత్రివర్గం ఈ విషయాన్ని గమనించి ఈ బిల్లును ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా. ఇప్పుడు మంత్రులకు యిస్తున్న ఇండ్లలో రెండు రకాలున్నవి. ప్రభుత్వం యొక్క స్వంతఆస్థిగాఉండి యివ్వబడుతున్న యిండ్లుకొన్ని, ప్రభుత్వం కొన్నియిండ్లను అద్దెకు తీసుకొని, వాటిని మంత్రులకు కేటాయించి. అద్దెమాత్రం తానేచెల్లిస్తూ వున్నవి. కొన్ని అలాగే ఉద్యోగులకొరకు కేటాయించే యిండ్లలో రెండురకాలున్నవి ప్రభుత్వమే ఉద్యోగులకు యిళ్లకేటాయించి. వారినుండి అద్దెవసూలుచేసేది ఒకటి. ఒకవేళ ప్రభుత్వాదీనములో యిళ్లలేక పోయినట్లయితే ఉద్యోగురే అద్దెచెల్లించి యితర యిళ్లను తీసుకొనడం మరొకటి. నాకు తెలిసిన ఒకవిషయాన్ని యిక్కడ ప్రస్తావిస్తాను. మద్రాసుకో ఒక సూపరింటెండెంటుగారికి ప్రభుత్వం విధిగా యిల్లు యివ్వవలసి వచ్చింది. ఆయనకు 450 రుపాయలు జీతం. మద్రాసు నగరమంతా వెతికినప్పటికీ 500 రూపాయలకోపల ఒక్క ఇల్లుదొరకలేదు. 500 రూపాయలకు ఒకయిల్లు తీసుకున్నారు అందువలన ఆయనమీద 450 + 500 రూపాయలు కలిపి income tax వేశారు.

ఈ సందర్భంలో నేనుఅడిగే ఒకప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్ప వలసి యున్నది. మంత్రులకు free గా యిళ్లను కేటాయించినట్లయితే ప్రభుత్వం house owners కు అద్దెగా ఎంత మొత్తమును యిస్తున్నది? ఆ భవనాలకు furnish చేయటానికి ఎంతడబ్బు అదనంగా ఖర్చుచేశారు? ప్రభుత్వం యీరెంటికీ సంబంధించిన లెక్కలు చెబితే బాగుంటుంది. నేనుచెప్పిన రెండురకాలైన యిళ్లలో వేటికొరకు యీబిల్లు ప్రవేశ పెట్టబడినది? ఈవిషయాలు మంత్రిగారు ముందే చెబితేబాగుండేది. చేయవలసిన ఖర్చు అంతా యిదివరకే చేయబడింది. యిప్పుడు కొత్తగా—అదనంగా చేయబోయేఖర్చు మీ యిందులోలేదు. అయినఖర్చును ratify చేయటానికి దీనిని enabling Act గా తీసుకొస్తున్నారా? అంటే 'కాదు' అంటున్నారు వారు. అందువలన యీ బిల్లును ప్రతిపాదించిన శ్రీ వెంకటరావుగారు చెప్పిన విషయాలనుబట్టి యిది ముందు రాబోయే ఖర్చుకొరకు మాత్రమేనని నేను అర్థం చేసుకొంటున్నాను.

మనం ఆంధ్రరాష్ట్రం ఏర్పడిన తరువాత చాలా simple గా వుందామని ఆశించాము. జాతీయోద్యమం ప్రారంభమైన రోజుల్లో ఇంగ్లీషు అధికారులు, ముఖ్యంగా గవర్నర్లు రాజభవనాలలోవుండి వృథాగా ప్రజలడబ్బు ఖర్చుచేశారు. ఈవిధంగా వుంటే పరిపాలనసాగదు అనిమనం అనుకున్నాం. ఈనాడు నామకః గవర్నర్లువున్నా, పరిపాలనఅంతా మంత్రులే చేస్తున్నారు. అందువలనమన మంత్రుల పరిపాలన ఏవిధంగా వుందో గమనించాలంటే నిత్యజీవితంలో వారు

నివసించే గృహాలనుబట్టి వుంటుంది. ఇదివరకు నిజాం ప్రభుత్వకాలంలో వారు కొన్ని యిళ్లనువారికి వుంచుకున్నారు. అప్పుడు మనమంతా యీ నిజాంప్రభుత్వం ఎక్కడనుంచి వచ్చింది అనుకున్నాం.

మిస్టరు స్పీకరు:—మనమంతా అంటేఎవరు?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— జాతీయ ఉద్యమంలో పనిచేసిన మనమందరం.

మిస్టరు స్పీకరు:—You will please use words very carefully. మనమందరంఅంటే నన్నుకూడా కలిపా?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—;—జాతీయోద్య మంలో తమరుకూడా పనిచేశారు గనుక ఆవిధంగా అన్నాను.

మిస్టరు స్పీకరు;—అసలు యిందులో రెండు objections వున్నాయి. మొదటిది అందరినికలిపిఅనడం. ఎందుకంటే మీతో ఏకీభవించనివారు చాలామంది వున్నారిక్కడ. రెండవది—మనమంతా అనడం technical objection క్రిందకు వస్తుంది. అందువలన జాతీయోద్యమంలో పనిచేసిన వారందరూ అన్నారు. అనకండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— జాతీయోద్యమంలో పనిచేసిన వారందరూ ఆవిధంగా అన్నారు—యిప్పుడు కరక్టు అనుకుంటాను.

మిస్టరు స్పీకరు— సుమారుగా కరెక్ట్. (నవ్వులు) (Interruption:) అందువలన స్పీకరును కూడా కలిపి మాట్లాడకూడదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—జాతీయోద్యమంలో తమరుకూడా పని చేయడం వలన-మనమంతా- అని వుపయోగించడం జరిగింది.

మిస్టరు స్పీకరు:—ఉంటే ఏమిలెండి।

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—సరే ఇప్పుడు మరచి పోతాను.

మనం simple గా వుండాలి. సామాన్య గృహాలలో నివసించాలి. అందరితో కలిసిమెలిసి వుండాలి. అందరం కలిసి గాంధీగారిని ఆదర్శప్రాయంగా పెట్టుకున్నాం. ఒకవేళ రాజకీయాలలో ఏమైనా భేదాభిప్రాయాలున్నా-ఆయన గురించి నాకేమీ అభిప్రాయ భేదంలేదు. నామటుకు నేను ఆయన ఆదేశించిన simplicity ని maintain చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—ఇంకా చిన్న కొల్లాయిగుడ్డ కట్టుకోవాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—గాంధీగారు అన్నదాని ప్రకారం-అందరి కంటె నేను simple గా వున్నాను. తక్కిన వారందరూ యిప్పుడునేను ధరించిన దుస్తులుధరిస్తే-అప్పుడు నేను గోచీ పెట్టుకుంటాను. Simplicity ని advocate చేయ డానికే వచ్చిన ప్రభుత్వమిది. అయితే ఆచరణలో మాత్రం-యీనాడు ఒక్కొక్క మంత్రిగారికే ఎటువంటి ఇల్లుకావలసి వచ్చిందంటే - 2, 3 వేలు పెట్టినా అటువంటి యిళ్లు అద్దెకు రావేమో ననిపిస్తున్నది. ఉదాహరణకు మన ముఖ్యమంత్రిగారు వుంటున్న Green Land చూడవచ్చు. దానికయ్యే electricity ఖర్చులు, furnishing కు అయిన ఖర్చులు ఎంతో-లెక్క లేమీ మాకుతెలియవు. ఆవిషయం ప్రస్తావిస్తే-మీకేమీ తెలియకుండా మాట్లాడుతున్నారు-అంటారేమోనని మాకు భయంగా వుంది. పైగా బజారుమాటలు యిక్కడ చెప్పవద్దు అంటారు. బజారు మాట ఏమిటంటే-దానికొరకు 5, 6 లక్షల రూపాయలు అయుంచంటున్నారు. కాని దానిని మేము నమ్మడం లేదు. అందువలన-దానికి సంబంధించి అయిన ఖర్చులు గురించి ప్రభుత్వం లెక్కలు యిస్తే బాగుంటుంది. హైదరాబాదుకు వచ్చిన తరువాత మన మంత్రులు నవాబులను మరిపించే భవనాలను తీసుకుంటున్నారు, జనమంతా నవాబులు పోయినారు గాని, మరొక నవాబులు వచ్చారు. కాని వీరికి టోపీలు లేవు, గనుక వీరిని నవాబులు అనడానికి వీలులేదేమో-అని అనుకుంటున్నారు. కాని మంత్రుల యిళ్ళను చూస్తే మాత్రం నవాబులుగానే అగుపడుతున్నారు.

శ్రీ కె. వెంకటరావు:—పోనీ, మహరాజా లనుకోమనండి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—మహరాజ దర్బారులేలెండి; మాకు ప్రభుత్వం అందుకు సంబంధించిన లెక్కలు అందజేసి నట్లయితే-దానికి audit department వారు అభ్యంతర పెట్టకుండుటకుగాను-మేముకూడా' మా మంత్రులు చాలా తక్కువ ఖర్చు చేస్తున్నారు-అని చెప్పడానికి వీలుంటుంది. అలాగే, water ఖర్చులు ఎవరు పెట్టుకుంటారు? అన్నారు-అది technical point అయితే అందుకు మాకేమీ అభ్యంతరం లేదు.

మిస్టర్ స్పీకర్:—మీరు recommend చేస్తారనే నమ్మకం లేకపోవడం చేతనే వారాలెక్కలు యివ్వడంలేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—బయట అయితే యివ్వక పోవడానికి ఆస్కారముంది. ఇక్కడ మాత్రం ప్రత్యేక ప్రశ్నవేస్తే లెక్కలు యివ్వకతప్పదు.

ఇంతకుముందు ఆభవనాలలోవున్న electric lights కాకుండా-యింకా కొన్ని lights పెట్టుకోవడం కూడా technical objection అయితే దానిని ఆమోదించడానికికూడా మాకు అభ్యంతరంలేదు. మంత్రులు యింకా గృహప్రవేశం చేయకముందే ఊరిలోవున్న కుర్చీలన్నీ కొనేసి, వారి యిళ్ళలో సర్దుకొని, యీ విధంగా 6, 7 లక్షల రూపాయలు అనవసరంగా ఖర్చుచేయడం దాగులేదు. కొద్ది standard తో మనం కర్నూలులో పరిపాలన సాగించాము. ఒక్కొక్క మంత్రి 20 వేల రూపాయలలో అక్కడ సర్దుకున్నారు. కాని యిక్కడి కొచ్చేసరికి లక్షల రూపాయలు అయినవి అంటున్నారు.

శ్రీ కె. వెంకటరావు:—అధ్యక్షా, పాపంవారు యింకా ఎక్కువ శ్రమ పడకుండుటకు-ఒక విషయం తెలియజేస్తాను. ఇక్కడకు వచ్చిన తరువాత మేము కుర్చీలుగాని, బెంచీలుగాని ఒక్కటి కొనలేదు. ఇదివరకు యిక్కడవున్న అమీనా డిపార్టుమెంటులోనివే సర్దుకున్నాము. పేపర్లో పడుతుందనే వుద్దేశంతో గోపాలకృష్ణయ్యగారు వూరికే వ్యంగ్యంగా మాట్లాడడం న్యాయంకాదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— నాకు పేపర్లో పడాలనే కోరికేమీ లేదు. ఒకవేళ ఆవుద్దేశమేవుంటే-వారికున్నకోరికకంటేనాకేమీ ఎక్కువలేదు.

శ్రీ కె. వెంకటరావు:—మంత్రులు ఆ విధంగా వుండడంలో తప్పులేదు. మంత్రులు ఒక రాష్ట్రానికి ప్రతినిధులు, పరిపాలకులు గనుక, వారావిధంగా వుండడంలో తప్పులేదు. Simplicity గురించి మాకు బోధించ దలచుకున్న-జాతీయోద్యమంలో పనిచేసిన-మహానాయకులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు simplicity ని ఏవిధంగా maintain చేస్తున్నారో తరువాత చెబుతాను. ఊరికే చెప్పిందే చెప్పడం వలన నేను యిక్కడ కూర్చోవడానికి కూడా చాలాకష్టంగావుంది. పైగా చాలామంది యివ్వాళ యిళ్ళకు వెళ్లిపోతున్నారను కుంటాను. వారికేమీ వెళ్ళవలసిన పనిలేదు. అందువలన ఊరికే తగువుదేనికని తమకు మనవి జేస్తున్నాను. (నవ్వులు).

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, యిళ్ళకు వెళ్లే విషయంలో నేనేమీ సహాయం చేయలేను; శాసనసభ వాయిదావేస్తే తప్ప. మనంబాధ్యతతో యిక్కడికి వచ్చాము. శాసనసభ ఎంతసేపు పనిచేస్తుందో అంతసేపూమనపైవున్న బాధ్యతను మనం నిర్వహించ వలసియున్నది.

మిస్టరు స్పీకరు:—మీ ఉపన్యాసము కానివ్వండి. Time అయిపోతున్నది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, మంత్రిగారునాఉపన్యాసంలో రెండు నిమిషాలు interrupt చేశారు గనుక ఆ time కూడానాకు తిరిగి ఇవ్వవలసి ఉంటుంది.

ప్రజల హృదయాల్లో మంత్రులు చాలా సామాన్యంగా వున్నారనే అభిప్రాయం కలగాలి. చిన్న గృహాలు అంటే—అతి సామాన్యమయిన గృహాలలో వుండమని నా వుద్దేశ్యం కాదు. కాస్త మర్యాదగా వుండే గృహాలలోనే వుండమనండి. కాని ఆడంబరం మాత్రం లేకుండా చూడాలి. అటువంటప్పుడే— మనం ఇతరులకు ఆదర్శప్రాయులవుతాము. శ్రీ నెహ్రూ ఈ విషయాన్ని గురించి చెబుతూ—గవర్నర్లను special trains లో travel చేయవద్దని ఆదేశించారు. అందువల్లనే రాష్ట్రపతి — యిదివరకంతా Special train లో వెడుతున్నప్పటికీ మొన్న మాత్రం Express లో ఒక చిన్న పెట్టెలో ప్రయాణం చేశారు. ఇన్ని వైపుల నుండి మార్పులు వస్తున్నప్పటికీ, మన మంత్రులలో మార్పులు రావడం లేదేమా! అని నాకు దిగులుగా ఉన్నది.

మంత్రి వెంకటరావుగారు మాత్రం తక్కువ ఖర్చులోనే ఉండగలరు. వారిని గురించి చెప్పడంలేదు. అందువల్ల మంత్రుల ఇళ్ళ ఖర్చు వివరాలు చెప్పిన బాగుంటుంది.

Mr. Speaker:— We have receivel some amendments. I am going to allow them. Because I have given special permission, it is fair that I shoull allow the amenlment also

ఒకదాని తర్వాత ఒకటి discuss చేయవచ్చును.

శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ:—అధ్యక్షా; మంత్రులకు పెద్ద పెద్ద ఇండ్లు ఎందుకని ప్రతి పక్ష సోదరులు చాలా విమర్శించారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు గాంధీగారి సిద్ధాంతం గురించి, simplictly గురించి చెప్పినారు. ఈ మధ్య కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ శ్రీమన్నారాయణ్ గారు "మీ పార్టీకి సర్వోదయ పేరు ఎందుకు పెట్టుకోకూడదు" అని కొందరడిగిన ప్రశ్నకు సమాధానంగా "సర్వోదయ పేరు పెట్టుకొని గాంధీగారి పేరును exploit చేయడం మాకు ఇష్టంలేదని" స్పష్టంగా చెప్పినారు. మనం ఇంక మిలిటరీని కూడా lispense చేసుకొనే స్థితిలో లేము. దానిని ఉపయోగించుకోవలసిన అవసరాన్ని మనం చూస్తూనే ఉన్నాము. అందువల్ల పెద్దపెద్ద సిద్ధాంతాల పేర్లు చెప్పడం కేవలం ఊహా మాత్రంగానే ఉంటవి. కాబట్టి కొన్ని నిత్య అవసరాలను కూడ గమనించవలసి ఉంటుందని భావిస్తున్నాను.

గత బడ్జెటు ఉపన్యాసములో ముఖ్యమంత్రిగారు మంత్రులు పెద్ద నివాస గృహాలను తీసుకోవలన అవసరాన్ని తెలిపినారు. అవి కేవలం వారి ఉపయోగార్థం కాదు. పెద్దపెద్ద ఇండ్లు మహారాజులకు మాత్రమే అవసరమన్నారు. ప్రజాస్వామ్యంలో మహారాజులు ప్రజలే అవుతారు. అలాంటి మహారాజుల ప్రతినిధులు

మైన మనలను receive చేసుకొనుటకు పెద్ద ఇంట్లు అవసరమే. ప్రతి రోజు ఎంతో మంది వారితో చర్చించుటకు వెళ్ళుతుంటారు. కాబట్టి వెళ్ళేవారంతా క్రింద కూర్చొనుటకు సిద్ధంగా ఉన్నారా అని అడుగుతున్నాను.

కొందరు ప్రతిపక్ష సభ్యులు:—(క్రింద కూర్చొడానికి సిద్ధమే)

మిస్టర్ స్పీకర్:—Interrupt చేయకూడదు.

శ్రీమతి ఎ. కమలాదేవి:— అది మాట్లాడే విధానాన్నిబట్టి ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:—బయటికి వెళ్ళగొట్టబడే విధానం గూడ ఉంది. Ple se obey the instructions issued by the Chair.

శ్రీమతి. టి. లక్ష్మీకాంతమ్మ:—కాబట్టి పెద్ద ఇండ్లలో ఉండడం కేవలం ఒక అవసరంగా ఉన్నది. ఎంతో కాలంలో వారిని కలుసుకొనుటకు వెళ్ళిన వారు ఆ విజటర్సు రూమ్సులో కూర్చొని ఆ పంకాల గాలిని అనుభవిస్తూ ఉంటారేగాని, మంత్రులుగాని, వారి భార్యలు గాని ఇంటినంతనూ అనుభవించరు. 'M inten nce of houses of Ministers' పేరున తెచ్చిన యీ బిల్లును సమర్థిస్తూ ప్రతి పక్ష సభ్యులు వారి అభిప్రాయాలను మార్చుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్ (చెన్నూరు):—అధ్యక్షా; ఆడిటర్ జనరల్ ఏదో అభ్యంతరం చెప్పారని. అందువల్ల clarification ఉద్దేశంతో ఇందులోకొన్ని మార్పులు తెస్తున్నామని మంత్రిగారు చెప్పినారు. ఇంతకు ముందు కొన్ని irregularitirs జరిగినవి. అందువల్ల retrospective effect ఇవ్వవలసిన అవసరం ప్రభుత్వానికి వచ్చిందనికూడ స్పష్టంగా కనిపిస్తుంది. అసలు Act. లో 250 రూ॥లు House Rent Allowance లేక free quarters అని వున్నది. దానికి విరుద్ధంగా 250 రూ॥లు విలువకంటె ఎక్కువవిలువచేసే ఇండ్లను ఈరోజు మంత్రులు తీసుకున్నారు. 250 రూ॥లు అనిచెప్పి అంతపెద్ద ఇండ్లనేగాక furniture పేరిట. gar lens పేరిట ఎంతో ఖర్చుచేస్తున్నారు. ఆంతకుక్రితం ఈఖర్చుఅంతా ఆ 250 రూ॥లలోనే ఉన్నట్లు చట్టంలో ఉన్నది. మంత్రుల ఇండ్లకు దాదాపు నెలకు ఏ 15 వందలవరకో ఖర్చు వౌతుండడంచేత ఆడిటర్ జనరల్ అభ్యంతరం పెట్టినారు. అందుచేత వీరు ఈసవరణ చట్టమును తెస్తున్నారు. అవి ప్రభుత్వపు ఇండ్లుకదా. ఖాళీగా ఉండటంకంటే మంత్రులు తీసుకొనుటలో తప్పేముందని వారనవచ్చు. Prince of Beeras ఒకపెద్ద ఇల్లును administrave college కి ఇచ్చారు, కాని అదిఏవిధంగా ఇచ్చారో పూర్తి వివరాలు నాకుతెలియదు. ఆవిధంగానే ఈఇండ్లను అద్దెలకైనా ఇవ్వవచ్చు. లేదా హైదరాబాదులో ఎంతోమంది కోటీశ్వరులున్నారు. వారికి అమ్మనైనాఅమ్మి

డబ్బుచేసుకొనవచ్చును. కాబట్టిఇవి ఏవిధంగానూ ఉపయోగ పడవని మంత్రులు చేసే వాదన కేవలం సత్యాన్ని మరుగు పరుచుట కొరకేతప్ప అంతకంటే ఏమీలేదు. కాబట్టి ఇలాంటి వృథాఖర్చులు జరుగకుండా చేయాలని మనవి చేస్తున్నాను.

ఇదివరకు చేసిన అనవసపుఖర్చును legalise చేస్తూ, యికముందుకూడా అది continue అవుటకు permission కోరుతూ ప్రభుత్వం ఈసవరణను తెచ్చింది. N. G. Os తమజీతాలు నెలకు రు 4 లేక 5 లు పెంచమని అడిగితే, వీల్లేదంటుంది. కానీ మంత్రులు నివసిస్తున్న ఇళ్ళఖర్చును రు 250/ల నుంచి 1,000 లేక రు 2,000 ల వరకు నెలఒక్కటికి పెంచమని ఈసవరణ ద్వారా కోరుతోంది సామాన్యంగా దీనికి మంత్రులు చెబుతున్నదేమంటే N. G. Os. జీతాలు పెంచడానికి కొన్ని కోట్లవుతుంది, మా ఇళ్ళకు మొత్తం లక్షా లేక రు 50 వేలుమాత్రమో అవుతుంది. కాబట్టి ఈసవరణను pass చేయమని కోరుతున్నారు. రోడ్డుకార్మికులకు, N. G. Os. కు జీతాలు రు 4—5 లు పెంచటానికి డబ్బులేదని చెబుతూ మంత్రులకు ఈఅవనపు ఖర్చుపద్దును సభవారు ఆమోదిస్తే, పేదప్రజలలో అసంతృప్తి ఇంకా అధిక మవుతుంది. కాబట్టి సభవారు ఈసవరణను pass చేయకూడదని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. కూర్మయ్య (గుడివాడ రిజర్వుడు):—అధ్యక్షా! నేనుఒక్కచిన్న సలహామాత్రం ప్రభుత్వానికి చేయదలచాను. నేను మద్రాసుప్రభుత్వంలో మంత్రిగానున్నప్పుడు ఆంధ్రరాష్ట్రం ఏర్పడ్డాక కర్నూలులో మంత్రుల జీవితం, వారిఇళ్ళు చాలా simple గా ఉండేవి. కానీ ఆంధ్రప్రదేశ్ వచ్చినతరువాత మంత్రులు పెద్ద పెద్ద భవనాలలో ఉంటున్నారు. ప్రజాప్రతినిధులకు అంతపెద్ద భవనాలు దేనికి? అంతడబ్బు దుర్వ్యయం దేనికనేభావంM. L. A. M. L. C. లకు, కొంతమంది మంత్రులకు ఉంది. ఒక మంత్రికిfurniture ఇస్తున్నారుకదా? ఇంకోమంత్రి మాత్రం ఎందుకు తీసుకోరాదనేభావంతోటే మంత్రులు furniture ను refuse చేయలేకుండా ఉన్నారని నేను అనుకొంటున్నాను. మద్రాస్ ప్రభుత్వంలో ఇళ్ళకు furniture కోసం రు 5,000/ లు sanction చేసి అంతకంటె ఎక్కువ ఖర్చుపెడితే వారిస్వంతడబ్బు పెట్టుకోవలసి ఉంటుందని order pass చేశారు. అప్పుడు నేనుకూడా మంత్రిగా ఉన్నాను. మంత్రిపదవి పోయాక ఆ సుఖాలను ఆ హోదాను నిలుపుకోగల తాహతు లేనప్పుడు, పెద్దభవనాలలో ఉండటంకాని, వాటిని furnish చేయటానికి రు 5,000/—లు ఖర్చుపెట్టడంకాని మంచిదికాదని తలచి, నేను ఆడబ్బు తీసుకోలేదు, అదీకాక నేను గాంధీగారి ఆశ్రమంలో జీవించిన వ్యక్తిని. వెంకటరావుగారు ఓమాండూరి రెడ్డియార్ గారు ఆడబ్బుఎందుకు తీసుకోలేదని అడిగారు, నాకు అవసరం లేదని చెప్పాను.

హైదరాబాదులో మంత్రుల ఇళ్ళు furnish చేయవలసిందే. ఈనాడు మనం Welfare state ను ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. ఇట్టిపరిస్థితిలో ఈనాటి మంత్రుల జీవితాలు, మహారాజుల జీవితాలకంటె చాలహెచ్చుగా ఉన్నాయని నేను అనుకొంటున్నాను. మహారాజులు జమిందార్లు తమఆస్థులుపోయి ఈనాడు తిండికి అవస్థపడుతున్నారు. పేదప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని, మంత్రులు ఆదర్శ జీవితాన్ని గడపవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఒక Middle School ను open చేస్తూ కలెక్టరుకు పెద్దపెద్ద buildings అవసరం లేదని వాటిని Public Institutions కు ఇవ్వడం మంచిదని చెప్పారు ఆవిధంగానే Anantapur District Collector యొక్క building ఒక public institution కు ఇవ్వడం జరిగింది, ప్రభుత్వంవద్ద పెద్ద buildings ఉంటే వాటిని public institutions కు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మంత్రులు తమకెంత అవసరమో, అంతవరకే ఇళ్ళుఉంచుకొని, తక్కిన ఖర్చులు తగ్గించుకొని, వారే తిరిగి సవరణను తీసుకువచ్చి మనప్రజలలోనున్న దురభిప్రాయాన్ని పోగొడతారని తలుస్తున్నాను.

నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు—అధ్యక్షా, మొట్టమొదటి రెండు నిమిషాలు చూస్తే ఈ బిల్లు అసలు వ్యతిరేకత లేకుండా pass అవుతుందని అనుకొన్నాను. కాని తరువాత చర్చ లోనికి దిగింది ఈ వ్యవహారం. ఈ చర్చ యొక్క సారాంశ మేమంటే మనది బీదదేశం గనుక అంతాకూడా బీదవారిగానే ఉండాలనే కోరికను ప్రకటించారు. వారితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రభుత్వంకూడ పూర్తిగా ఏకీభవిస్తున్నది. ఒకరోజు రాత్రి ఎనిమిది గంటలయ్యాక, వర్షం కురుస్తుండగా, కర్నూలు నుండి వచ్చిన రైలునుండి సికింద్రాబాదు స్టేషనులో దిగాను. నా భార్యను, స్వంత సామాను తీసుకొని ఎక్కడకు వెళ్ళాలో తెలియలేదు. ఇళ్ళుదొరకడం చాలా కష్టంగా ఉందని ఇక్కడి Organisers చెప్పారు. అప్పుడు తాత్కాలికంగా ఎక్కడో దిగాను. తరువాత నాకొక ఇల్లు కేటాయించారు. అందులో పూర్వం ఒక office ఉండేది. అందులో కుళాయి వగైరా వసతులు 'residential requirements' లేవు. అందుకు కారణం అంతకుముందు దానిలో office ఉండటమే. House owner ఆ యింటిని లక్షాఏభయివేల రూపాయలకు అమ్మకొనడంవల్ల నేను ఖాళీచేయవలసి వచ్చింది. పశువుల ఆసుపత్రి ప్రక్కనున్న office లోకి మారాలని చూశాను. కమ్యూనిష్టు మంత్రులైనా అందులో ఉండడానికి అంగీకరించరు. ఆ యిల్లు చాలా చిన్నది, కావలసిన వసతులు లేకపోవడమే దానికి కారణం. నేను ఆ యింటిలోకి మారినచో, M. L. As Hostel దగ్గరలోనే

ఉండుటచే, M. L. As అంతా మాయింటిలోనే ఉంటారేమోనని కూడ భయపడ్డాను. దానిని బాగుచేయడానికి engineers రు 16 వేలు estimate వేశారు. అందుకు రు 16 వేలు ఖర్చు పెట్టకూడదని file మీద వ్రాశాను. దానిమీదట Engineers examine చేసి, except 2 or 3 thousand nothing can be saved if that house is to be occupied" అని వ్రాశారు. నేను ఇల్లు చూడడానికి వెళ్ళివస్తానంటే, సంజీవరెడ్డిగారు 2—3 రోజులు ఆగమని చెప్పారు. గోపాలరెడ్డిగారు కేంద్రంలో మంత్రిగా వెళతారు కాబట్టి, ఆ ఇంటిలోకి వెళ్ళమంటారనుకొన్నాను. అదే నిజమైంది. నేను, నాభార్య ఆ యింటిలో ఉంటున్నాము. నాకు పిల్లలుకూడ లేరు. ఇంత పెద్ద ఇల్లు నాకవసరంలేదని తెలుసు. కాని నేను ఉంటూ 4 గదులు guests' rooms గా పెట్టినా అవి చాలడంలేదు. నాకు ఆంధ్రరాష్ట్రంతో గల సంబంధవల్ల నియోజకవర్గం నుంచి, యింకా యితర చోట్ల నుంచి వచ్చే మిత్రులకు guest rooms సరిపోవడంలేదు. నాకు ఎవరైతే ఓట్లు ఇచ్చారో, ఎవరిని రైతులనుకొంటున్నామో వారి కోసమే ఈ యిల్లు ఉపయోగపడుతోంది. ప్రజా ధనంతో రాజభోగాలనుభవించాలనుకోవడం లేదు మా అవసరాలకు మించి ఏమీ దుర్వ్యయ్యం చెయడంలేదు. ఈ మంత్రి పదవులే శాయమని భావించడంలేదు. ఇవి యెప్పుడు పోతాయో తెలియదు. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, నేనుకూడ అప్పుడప్పుడు సంచీలు పట్టుకొంటున్నాము. అధికంగా నాకు కర్రకూడ వస్తుందేమో—60 సం॥ రాలు వస్తున్నాయి గనుక, అది పట్టుకొని నడవడానికి నాకేమీ అభ్యంతరంలేదు

గంటల కొలది పనిచేసి ఇంటికి వచ్చిన తరువాత కొంత పర్సనల్ కంఫర్ట్ వుండాలని మనవి చేస్తున్నాను. Fan త్రిప్పుకునే హక్కు కూడ లేకుండా చేయాలని మంత్రిని అడవిలో వుంచి కణ్వమహర్షితో compare చేసి మిగిలినవారంతా సుఖంగా వుండాలనుకోవటం న్యాయమైన విషయం కాదని మనవి చేస్తున్నాను. ఇంటికి 100, 150 ఫైల్స్ వస్తూ వుంటాయి. వాటికొరకు "రాక్" లేకపోతే పనిజరగదు. ప్రక్కనే Table కూడా ఉండాలి. ప్రభుత్వ రిపోర్టులు మా స్వంత పుస్తకాలు, పెట్టుకొనటానికి బీరువాలు, మా ఇంట్లో ఉండే వస్తువులు, ఎవరయినా వస్తే కూర్చోటానికి రెండు సోఫా సెట్లు వుంటాయి. Madras లో 3500 ఇచ్చేవారని కూర్మయ్యగారు చెప్పారు. ఈ రోజు మావూరైన ముక్కామలవెళ్ళి చూస్తే అచ్చట 3500 లు॥ విలువ చేసే ఫర్నిచర్ లేదు. లక్ష్మీకాంతమ్మగారు చెప్పినట్లు కూర్చోటానికి సోఫాలే అక్కరలేదు. కాన్పురెన్సులలో కూర్చున్నట్లుగానే క్రింద కూర్చోవచ్చును. కాని ఇంటికి వచ్చే గెస్టులను మర్యాద చేయటానికి అవి అవసరం. తాను Madras లో 3,500 తీసుకోలేదని కూర్మయ్యగారు చెప్పారు. ఆయన ఊరికి దూరంగా సముద్రపు ఒడ్డున వుంటూ వుండేవారు. ఒక్కసారి నేను ఆయన ఇంటికి వెళ్ళినప్పుడు

చేపల వాసన భరించలేకపోయాను. అక్కడ ఫర్నిచర్ అవసరము లేదు కాని ఆ స్థలం వదలి Mount Road లో వుంటే అక్కడ ఫర్నిచర్ అవసరమై వుండేది. కర్నూలు నుంచి వచ్చిన తరువాత ఇక్కడ ఒక్క కుర్చీగాని, బెంచీకాని కొనలేదు. ఇక్కడ అమీనా డిపార్టుమెంటుకు వున్న కుర్చీలు, బెంచీలు, ఇంద్లే మేము వాడు కొంటున్నాము. ఏదైనా గుడ్డ మాసిపోతే కొత్త గుడ్డను వేయటం తప్పితే కొత్త కుర్చీలను కొనటం జరగలేదు.

Simple గా కనిపించాలని కొందరు చెప్పారు. నేను simple గా వున్నాననే నేను అనుకొంటున్నాను. అంచుల కండువా చిన్నప్పటినుండి, 1927 నుంచి వేసుకొంటూనే వున్నాను. 'శంకర్' తన కార్టూన్స్‌లో కూడా నా అంచుల కండువాను వేయటం మర్చిపోడు. ఇప్పుడు మంత్రి అయిన పిదప తీసివేస్తే ప్రపంచాన్ని దగా చెయ్యటానికే అంచుల కండువా తీసివేశాడని అంటారు, ఉపన్యాసాలు చెప్పుతాము కాని నిజంగా chance వస్తే సుఖంగా వుందామనే కోర్కె లేనివాడు ఎవ్వడూ వుండడు. కర్నూలులో 12 లక్షలు ఖర్చుచేసి హాస్టలు కట్టించే వరకు M. L. A లు అంతా tents లోనే వుంటూ వుండేవారు. కొత్త హాస్టలు కట్టిన తరువాత ను పాత టెంటులోనే వుంటాను లేకపోతే సత్యాగ్రహం చేస్తాను" అని ఆనాడు వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పలేదు. నేను, వారు 30 సంవత్సరాల నుంచి స్నేహితులం కనుక వారి సంగతి నేను ఇప్పుడు చెబుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా! ఆఖరి రోజువరకు నేను పాత tent లోనే వున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—పాత tents close చేశారు. వారు అందులో లేరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—నేను అజంతా హాస్టల్లో ఉన్నాను కాని కొత్తవాటిలో లేను.

శ్రీ కె. వెంకటరావు:—వారు వెళ్ళలేదు. ఇక్కడ కూడా వారు ఒక్కరు ప్రత్యేకంగా ఒక్క గదిలో వుంటున్నారు. వారి చదువుకు విఘ్నం కలుగకుండావుంటానికే తమ ఒక్కరికి ఒక్కగది యివ్వమని కోరారు. కనుక సుఖంగా వుందామని అను కోవడం అసహజంకాదు. అందుచేత ఆంధ్రదేశములో రివల్యూషన్ తేవటానికే ఈ బిల్లు తీసుకువస్తున్నామని అనుకోవటం మంచిది కాదు. బొంబాయిలోని మంత్రులకు బొంబాయిలోను, పూనాలోను రెసిడెన్సీలు ఉన్నాయి. అలాగే బెంగుళూరులోని మంత్రులకు మైసూరులోను, బెంగుళూరులోను వున్నాయి. ఆంధ్రదేశంలో మంత్రుల మైనందుకు మా ప్రారబ్ధం ఇలావుంది. మేము ఏదో చేస్తునట్లుగా ప్రసాద్‌గారు అన్నారు.

కర్నూలులో వుండగా మా electricity, water charges ప్రభుత్వమే be r చేసేది. ఇప్పుడు ఆ ఖర్చులను ప్రత్యేకంగా mention చేయటానికి కారణం ఆడిటర్ జనరల్‌నుండి ఒక ఉత్తరం రావటమే. House కు Furnished house కు distinction draw చేయటంకోసం ఆయన చెప్పిన ప్రకారం దీనిని తీసుకువచ్చాము Possibility వుంటే ముఖ్య మంత్రి అవుదామనే గోపాలకృష్ణయ్యగారికి వుంది. వారే ముఖ్య మంత్రిఅయితే గ్రీన్ లాండ్స్ ఇస్తే వద్దనడు. అందుచేత ఇది చాలా చిన్న విషయమని మనవి చేస్తున్నాను. గోరంతను కొండంతగా చేయవద్దనే నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను. ఒక సభ్యుడు T A గురించి మాట్లాడ బోతుండగా అధ్యక్షులైన మీరు వద్దని వారించారు. గత నెల Chief Minister పెట్రోలు బిల్లుకు 600 ఇచ్చారు, కాని మాకు యిచ్చేది 200 రూపాయలు. మేముకూడా simplicity కి చాలా ఇష్టంగా వున్నాము. చిన్న ఇండ్లు కట్టుకొని క్రమేణా వాటిలోకి మారిపోవాలనే అనుకుంటున్నాము. అధ్యక్షులైన మీరు మేము కూడా అందరము కంబళీల మీదనే పుట్టి పడుకొని ఈనాడు మెత్త మీదకు వచ్చాము కాని మెత్తమీదనే పుట్టలేదు. మెత్త మీదనే చనిపోయే ఆస్కారం మంత్రులకు ఈ నాడు లేదు. ఆనాడు మనం పడుకున్న కంబళీలు, ఉపయోగించుకున్న చిప్పలు, యింకా నా మనస్సులో మెదులుతూనే వున్నాయి. ఇప్పుడు మనం చేస్తున్నది distribution of poverty కాదు Affluence ను create చేయటానికే మనం ప్రయత్నిస్తున్నాము. ఇందులో క్రొత్త విషయాలేవి లేవు. ఆడిటర్ జనరల్‌గారి సలహా ప్రకారం ఈ విధంగా చేస్తున్నాము. హెచ్చుగా ఖర్చు పెట్టాలనే ఉద్దేశ్యం దీనిలో లేదు. కనుక గౌరవ సభ్యులు human side గా ఆలోచించి, జరుగుతున్న వ్యవహారాన్ని మనసులో వుంచుకొని వున్న amendments ను ఉపసంహరించుకుని, ఈ బిల్లును ఏకగ్రీవంగా pass చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను

Mr. Speaker:—The question is:

"That the Andhra Payment of Salaries and Removal of Disqualifications (Andhra Pradesh Second Amendment) Bill, 1958; be read a first time.

The motion was adopted.

Sri K. Venkata Rao:—I beg to move:

"That the Bill be read a second time.

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"That the Andhra Payment of Salaries and Removal of Disqualifications, (Andhra Pradesh Second Amendment) Bill, 1958 be read a second time.

The motion was adopted.

CLAUSE 2

Clause by Clause reading

Sri B. Shankarayya:—I beg to move:

"Delete Sub-clause (ii) of Clause 2".

Mr. Speaker:— Motion moved.

శ్రీ బి. శంకరయ్య:—అధ్యక్షా, మంత్రులకు comfortable గా ఇల్లు ఉండాలా, అక్కరలేదా అనే ప్రశ్నకాదు ఇక్కడ. చట్టంలో రు 250 లను కాని ఆ పరిమితికి లోబడిన ఇల్లును కాని తీసుకోవచ్చును అని ఉన్నది. సామాన్య సౌకర్యాలు అందరికి కావలసిందే. మంత్రులకు అవసరంగా కూడా సౌకర్యాలు కావలసిందే. విద్యుచ్ఛక్తి వద్దు అని, అతిధులు రావద్దని ఎవరూ అనడంలేదు. రు 250 ల లోపల ఆ సౌకర్యాలు వస్తాయా లేదా అనేది చర్చ. రాష్ట్రంనుంచి, తమ నియోజక వర్గం నుంచి వచ్చిన అతిధులను receive చేయవలసి ఉంటుంది, నిజమే. రు 250 లు పరిమితి అనేది లేకుండా వేలు, లక్షలు ఖర్చుచేయడానికి వీలుగా బిల్లు మార్చాలనే...

శ్రీ కె. వెంకటరావు:—ఇది అన్యాయమైన ఆరోపణ. రు 250 ల లోపల అద్దెగల ఇల్లు అయివుండాలని ఇదివరకు చట్టంలో ఎక్కడా లేదు. అట్లాగే వుంటే కాబినెట్ వారితో చెప్పి ఈ బిల్లును ఉపసంహరింప చేస్తాను. రు 250 లు allowance, అని ఉన్నది. రు 250 ల లోపలనే ఇల్లు ఉండాలని ఎక్కడాలేదు. ఇక ముందు రు 250 ల లోపలనే ఇల్లు ఉండాలని చెబితే అర్థం ఉన్నది.

శ్రీ బి. శంకరయ్య:—ఇంటికి రు 250 లు allowance అంటే ఆ లోపల ఉండే ఇల్లునే తీసుకోవాలని కదా అర్థం.

శ్రీ కె. వెంకటరావు:—మీ అర్థం సరికాదు.

శ్రీ బి. శంకరయ్య:—రు 250 ల లోపలనే ఇంటికి ఖర్చు చేసి ఉన్నట్లయితే, ఆ లోపలనే ఇంటి అద్దె, విద్యుచ్ఛక్తి అన్నీ సరిపుచ్చినట్లయితే, Auditor-General ఆక్షేపణ చేయటానికి అవకాశం ఉండేది కాదు కదా.

శ్రీ కె. వెంకటరావు:—ఈ రోజున మంత్రులు రు 1500 లు చేసే ఇంట్లో ఉన్నా Auditor Generalo bject చేయడు. ఆ ఇంట్లో ఉన్న water connections, electricity charges ఇప్పుడు ఇవ్వటానికి లేదు. దానికోసమే ఈ బిల్లు తెచ్చింది. నీళ్ళ ఖర్చు, దీపాల ఖర్చు మంత్రులే భరించుకోవాలి, ప్రభుత్వం ఇవ్వ కూడదు అని చెబితే చెప్పండి; అది వేరే సమస్య.

శ్రీ బి. శంకరయ్య:—ప్రభుత్వ ఉద్దేశ్యం అదే అయితే రు 250 ల లోపల కలిసి వచ్చేటట్లు సవరణ ఎందుకు పెట్టకూడదు?

మిస్టర్ స్పీకర్:—మీరు యిచ్చిన సవరణ వేరే వస్తుంది.

శ్రీ బి. శంకరయ్య:—అంతు లేకుండా ఖర్చుచేసే అవకాశాన్ని ఈ సబ్-క్లాజ్ కలిగిస్తున్నది. మంత్రిగారు ప్రభుత్వ ఉద్దేశ్యం అని చెబుతున్నదానికి ఇది భిన్నంగా ఉన్నది. రు 250 ల లోపలనే rent, electricity, water charges ఇమిడి వచ్చేటట్లు సవరణ తెస్తే అందరము ఏకగ్రీవంగా అంగీకరించి ఉండేవారము. ఎంతఖర్చు చేసినా చెల్లేటట్లు ఈ బిల్లు అవకాశం యిస్తోంది. అటువంటి అధికారం తీసుకోవడం న్యాయమా?

శ్రీ కె. వెంకటరావు:— అటువంటి అధికారాన్ని తీసుకోవడంలేదు. ఇందులో నీళ్ళను గురించి, electricity ని గురించి మాత్రమే ఉన్నది. అది లేకపోతే మా మీద restriction ఏమీ లేదు. A. G. అభ్యంతరమూ లేదు. నీళ్ళకు, electricity కి రు 20 లు మేము ఇచ్చుకొని రు 2000 లు ఇంట్లోవున్నా A. G. గారికి అభ్యంతరం లేదు. ఈ విమర్శనలో న్యాయంలేదు.

శ్రీ బి. శంకరయ్య:—చిన్న ఇంట్లో ఉంటే electricity కి కూడా ఇంత కాదు. నా సవరణను అంగీకరించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వెంకయ్య (అద్దంకి):—అధ్యక్షా, మంత్రిగారి ఉపన్యాసం విన్న తరువాత రు 5400 ల సంవత్సర ఆదాయం పరిమితిలో రైతులు—

మిస్టర్ స్పీకర్:—ఆ విషయం ఇప్పుడు తీసుకురాకండి.

శ్రీ ఎన్. వెంకయ్య:—అటువంటి రైతులనుంచి వచ్చే ఆదాయంతో నడుప బడే ప్రభుత్వంలోని ఉద్యోగులు రు 5,400 ల లోపల ఖర్చును పరిమితం చేసుకునే ధోరణి లేదని—

మిస్టర్ స్పీకర్:—అది ప్యాసు అయితేకదా। 5,400 అవుతుందో 9,000 అవుతుందో—

శ్రీ ఎన్. వెంకయ్య:—ఒక్క ఇంటికి మాత్రమే ఇన్ని అవసరాలుంటాయి అని తెలుసుకునే అవకాశం కలిగింది. దేశంలో చాలా బాధలు పడుతూ, తక్కువ ఆదాయం వచ్చే జనంమీద పన్నులు వేసి—

మిస్టర్ స్పీకర్:—మీరు సవరణను బలపరుస్తున్నారా?

శ్రీ ఎన్. వెంకయ్య:— సవరణను బలపరచడంలేదు. దేశంలో తక్కువ ఆదాయం కలిగిన ప్రజలున్నారు. వారిని దృష్టిలో పెట్టుకుని మంత్రుల ఇండ్లపై చేసే ఖర్చును రు 250 ల లోపలనే ఇముడ్చుకోవాలని అందుకు అనుగుణంగా సవరణను తీసుకురావాలని కోరుతున్నాను.

Mr. Speaker:—The question is:

"Delete sub-clause (ii) of Clause 2."

The motion was negatived.

Sri B. Shankarayya :—(Buchireddipalem—General) I beg to move:

"Delete the explanation to Clause 2".

Mr. Speaker:—Motion moved.

(Pause)

Mr. Speaker:—The question is:

"Delete the explanation to Clause 2".

The motion was negatived.

Sri S. V. K. Prasad:—I beg to move:

"Add the following at the end of Sub-clause (i) of Clause 2:—

'whose total cost including the rent of the house to the Government shall not exceed two hundred and fifty rupees per mensem'."

Mr. Speaker:—Motion moved.

శ్రీ ఎస్. వి. కె. ప్రసాద్:—అధ్యక్షా. యీ బిల్లును బట్టి 250–రూపాయలు ఇంటి అద్దెగాని లేదా అన్ని సౌకర్యాలు 'నీటి సరఫరా ఖర్చులతో కూడా' గల ఇంటిని మంత్రులకు ఏర్పాటు చేయవలెనని వున్నది. ఇది సమంజసమైన విధానం కాదని నేననుకుంటున్నాను. 250–రూపాయల అద్దెకు మించని ఇండ్లనే మంత్రులకు యివ్వవలెను గాని అన్ని సాధన సామాగ్రులు గల పెద్ద పెద్ద భవనాలను మనం వారికి యివ్వనక్కర లేదు, ఎంతో డబ్బు ఖర్చు పెట్టి ఫర్నిచర్ మొదలైనవి కొననక్కర లేదు. హెచ్చుగా ఫర్నిచర్ ఉన్నట్లయితే దానిని అమ్మి ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు జమకట్టవచ్చు. మంత్రుల ఇండ్లకు అతిధులు వస్తారన్న కారణంచేత వారికి పెద్ద ఇండ్లు యివ్వ నక్కరలేదు. యం. యల్. ఎ. లతో కూడా పని వున్న వారు అనేకమంది వారి ఇండ్లకు రావచ్చు. మంత్రులలో కొంత ఆస్తులు వున్నవారు కూడా చాలామంది వున్నారు. అతిధికి సౌకర్యాలు వారే ఏర్పాటుచే సుకొన వలెను గాని అందునిమిత్తం ప్రభుత్వ ధనాన్ని వినియోగ పరచరాదు. అందువల్ల నా సవరణను అంగీకరింపమని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—వెనుకటి చట్టం యొక్క ఉద్దేశ్యానికి యీ బిల్లు యొక్క ఉద్దేశ్యానికి తేడాలేదు. గౌరవ సభ్యులు చెప్పిన రెండు పాయింట్లు సరి అయినవి కావని నా అభిప్రాయం. అందువల్ల నేను యీ సవరణను అంగీకరించుట లేదు.

Mr. Speaker:—The question is:

"Add the following at the end of Sub-clause (i) of Clause 2:—

> 'whose total cost including the rent of the house to the Government shall not exceed two hundred and fifty rupees per mensem'."

The motion was negatived.

Sri S. V. K. Prasad:—I demand a diversion, Sir.

The House then divided: Ayes: 29; Noes: 74

The motion was negatived.

Mr, Speaker:—The amendments given notice of by hon. Sri P. Narasinga Rao and Sri G. Yellamanda Reddy are similar to that of hon. Sri S. V. K. Prasad. So, they need not be taken up. I shall now put the Clause 2 to vote.

"The question is:

"That Clause 2 do stand part of the Bill.

The motion was adopted.

Clause 2 was added to the Bill.

CLAUSE 3

Mr. Speaker:—The amendments given notice of by the hon. Members to Clause 3 are similar to the amendment to Clause 2 which have been lost. So, these amendments to Clause 3 need not be repeated. I shall put the Clause 3 to vote.

The question is:—

"That Clause 3 stand part of the Bill"

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 1

Mr. Speaker:—The question is:

"That Clause 1 stand part of the Bill".

The motion was adopted.

Clause 1 was added to the Bill.

PREAMBLE

Mr. Speaker:—The question is:

"That the Preamble do stand part of the Bill"

The motion was adopted.

The Preamble was added to the Bill.

Sri K. Venkata Rao:— I beg to move that the Bill be read third time and passed.

Mr. Speaker:—Motion moved.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) :—అధ్యక్షా. సామాన్యంగా ఆశయాలు ఆదర్శాలు కేవలం ప్రచారానికి. ప్రదర్శనకు మాత్రమే సంబంధించినవి కావు. అవి అమలు జరపాలి, ఆచరణలో పెట్టాలి. ఆ రోజున మాత్రమే మనము చేసిన ప్రకటనలకు ఆచరణలో ఏదైనా అర్థం ఉంటుంది. విలువ వుంటుంది. ప్రస్తుతం ప్రచారంలో ఉన్న ఒక విషయం గమనిద్దాము. సోషలిస్టు లక్ష్యాన్ని స్వీకరించి నటువంటి యీ ప్రభుత్వము, ఆదాయాలను పరిమితం చేయాలని కోరుతున్న యీ ప్రభుత్వము పరిమిత ఆదాయము కలిగిన ప్రతి ఒక్కరు ఎటువంటి సౌకర్యాన్ని పొందగలుగుతారో, అదే సౌకర్యాన్ని మంత్రివర్గం పొందటానికి అవకాశము ఉన్నది కాని, అంతకు మించిన సౌకర్యాన్ని పొందటానికి వీలులేదు. ఈమధ్యన ముఖ్యమంత్రిగారు శాసన సభావేదికలో కూడ ప్రకటన చేసి ఉన్నారు.

ఒక్క వ్యవసాయ రంగంలో ఉన్నటువంటి ఆదాయాన్ని పరిమితము చేయటము మాత్రమే కాదు; అన్నిరకాల ఆదయాన్ని కూడా పరిమితము చేయాలని చెప్పారు. అందుచేత, ఆ రకమైన లక్ష్యాన్ని స్వీకరించి నటువంటి మనము, ఆదాయములన్నీ పరిమితము అయిన పక్షములో అధికమైన విలువగలిగిన భవనాలలో నివాసము చేయటానికి అవకాశం ఎక్కడైనా కలుగుతుందా అన్నది ఆలోచన చేయాలి. అందుచేత మనము ఉన్నతమైన, ఉత్కృష్టమైనటు వంటి భవనాలలో, భవంతులలో నివాసము చేస్తున్న పరిస్థితుల్లో, సామాన్యమైనటు వంటి ప్రజలకు "ఇంతకు మించిన ఆదాయం మీకు ఉంచటానికి వీలులేదు" అని ప్రచారం చేసినట్లయితే, అది కేవలం బూటకము అవుతుంది. ఇవి దగాకు మాత్రమే ఉద్దేశించబడిన వాక్యాలు అవుతాయి. అందుచేత యీరోజు లగాయితూ ఇంతకు మించిన ఆదాయం సంపాదించటానికి ప్రయత్నం చేసిన ఏ ఒక్కరైనా సరే అనుభవించటానికి అర్హత ఉన్నటువంటి సామాన్యమైన వసతి గృహాలలో మాత్రమే ప్రతి ఒక్కరు నివాసము చేయాలిగాని, అంతకు మించిన గృహాలలో ఉండటానికి వీలులేదు; కాని, ఆవిధంగా ఉన్నట్లయితే మనం ఆశించి నటువంటి సోషలిస్టు లక్ష్యానికి భంగము కలుగుతుందని నేను మనవి చేస్తున్నాను. ఇంతేకాదు. ఈమధ్యన దేశంలో ఉన్నటువంటి ఆర్థిక క్లిష్టపరిస్థితులను ఉద్దేశించి, పొదుపు ఉద్యమము దేశంలో ప్రచారము చేశారు. పొదుపు ఉద్యమము ఇతరులకు ప్రచారము, ప్రబోధము చేసేదిమాత్రమే కాదు; వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరు——ముఖ్యంగా మంత్రులు——ఆచరణలో అమలులో పెట్టవలసిన అవసరము ఉన్నది. కాని ఇది ఎక్కడ అమలులో ఉన్నది? మంత్రివర్గం పొదుపు సాధించేందుకు బదులు, అధిక మైనటువంటి, అమితమైనటువంటి వ్యయాన్ని కాంక్షించినట్లయితే, అది న్యాయంకాదు. అది ఎంతమాత్రం సబబుకాదు. పొదుపు ఉద్యమంయొక్క ప్రధానమైన లక్ష్యానికి భంగకరమైన బిల్లును యీరోజున ప్రవేశపెట్టి, తర్వాత ప్రజలదగ్గరకు పోయి స్మాల్ సేవింగ్స్ పేరుతోనో, పొదుపు ఉద్యమం పేరుతోనో ప్రభుత్వం అధికమైన ఆదాయాన్ని సంపాదించటానికి ప్రయత్నం చేసినట్లయితే ప్రయోజనం లేదు. ఇప్పుడు రెండు విషయాలు ఉన్నవి. ఒకటి——సామాన్యంగా ఒక మనిషి నివసించటానికి అవకాశము కలిగినటువంటి గృహవసతి ఉన్నదా, లేదా అన్నది చూడటము; రెండు——పెద్ద అధికార పదవిలో ఉన్నాము కాబట్టి, యీ డిగ్నిటీకి సరిపోయినటువంటి పెద్ద భవంతులలో ఉండాలనే టటువంటి కోరికతో చూడటము. ఈ రెండింటిలో ఏది న్యాయమైనటు వంటిది, అని మనము ఆలోచించాలి. కేవలము డిగ్నిటీకి మాత్రమే సంబంధించి నటువంటి వ్యవహారముగా దీనిని భావించినట్లయితే, అది సరైనటువంటి విధానము కాదు; సరైనటువంటి లక్ష్యము కాదు అని మనము స్పష్టంగా అర్థం చేసుకొన గలుగుతాము. కాని, ఇది

కేవలం సామాన్యమైన సౌకర్యాలకు. కమ్ఫర్ట్స్‌కు సంబంధించిన విషయం మాత్రమే అని చెప్పినట్లయితే ఇందులో ఏమాత్రం నమ్మటానికి వీలులేదు. ప్రస్తుతం మంత్రులు అనుభవిస్తున్నటువంటి సౌకర్యాలు. సామాన్య మైనటువంటి సంసారికి కావలసినటు వంటి అవసరాలకు మించి ఉన్నవి. ఇవి విపరీత మైనటువంటి భోగ లాలసత్వానికి పనికివచ్చేదిగా, పాదుషాలు, నవాబులు, చక్రవర్తులు నివసించటానికి వీలైన పరిస్థితిలో ఉన్నవి. కాబట్టి యీ పరిస్థితిని ఆలోచనచేయండి. శ్రేయోరాజ్య లక్ష్యాన్ని స్వీకరించినటువంటి దేశంలో చూసినట్లయితే, అక్కడ మంత్రులు, ముఖ్య మంత్రులు, ప్రధానమంత్రులు తమ స్వంత ఇళ్ళలో, లేదా అద్దె ఇళ్ళలో ఉండటం జరుగుతున్నది. స్వీడన్‌లో చూసుకొంటే, అక్కడి మంత్రులకు మొత్తం జీతం 800 రూపాయలకు మించకుండా ఉంది. అక్కడ ప్రధానమంత్రి భార్య స్కూలులో టీచర్‌గా పనిచేస్తూఉంటుంది. అక్కడి ప్రధానమంత్రి ఆఫీసుకు పోవాలంటే ట్రామ్‌కార్‌లో తను ప్రయాణం చేయడం తటస్థిస్తోంది. శ్రేయోరాజ్యం లక్ష్యంగా తీసుకున్నటువంటి దేశాలలో మానసికంగా మార్పు రావాలి. ఆచరణలో మార్పు రావాలి. ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలి. అందరూ ఏకంగా సమానమైన పరిస్థితిలో నివసించటానికి కావలసినటువంటి అవకాశాలు మనం ముమ్మూర్తులా కల్పించాలంటే, మంత్రుల మనస్తత్వంలో మార్పు రావాలి, ప్రజల మనస్తత్వంలో మార్పురావాలి. అంతేకాని, ఆదాయాలను పరిమితం చేస్తామంటే ప్రయోజనం లేదు. దానికి కావలసినటువంటి మనస్తత్వాన్ని మనం ముందుగానే సాధించాలి. అనుగుణ మైన మార్పులు సాధించటానికి వీలైనటువంటి బిల్లు ఇది కాదని నేను మనవి చేస్తు న్నాను. ప్రభుత్వం మార్పులు తీసుకు రావటానికి ప్రయత్నిస్తూ, ప్రజలలో ఉత్సాహాన్నీ, ప్రోత్సాహాన్నీ కల్పించుట లేదు సరికదా. వాళ్ళు స్వీకరించిన ఆదర్శాలకు భంగమును, కళంకమును కల్పిస్తున్నదని నేను భావిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—అధ్యక్షా, శ్రీరామ్మూర్తిగారు అంత మాట్లాడి నప్పుడు, నేను కొంతైనా మాట్లాడకపోతే బాగుండదు. మేము ఇద్దరము ఒక ఊళ్ళోనే తయారైనాము. అంటే, ఆయన విజయనగరంలో చదువుకున్నాడు. నేనుకూడా విజయనగరంలోనే చదువుకున్నాను. అక్కడ బొంగుల దిబ్బ అని ఒకటి వున్నది. అక్కడ వార్తలు ఊరికే సృష్టి అవుతాయని ప్రసిద్ధి. నా మిత్రుడూ అక్కడ ఉన్నవాడే. నేనూ అక్కడ ఉన్నవాడినే. ఈ బిల్లుమీద యింత చర్చ అయి, ఏదో ఒక నిర్ణ యానికి వచ్చిన తర్వాత, మా శ్రీరామ్మూర్తి ఇంత ఉపన్యాసం ఇవ్వటం ఎలక్షన్ కాంపిటీషన్ యీ హవుస్‌లో ఉంటే (వారి ఉపన్యాసం) అవసరంకాని—లేకపోతే ఎందుకు? నేను వారికి ఒక్కటే మనవి చేయదలుచుకున్నాను. శ్రీరామ్మూర్తిగారు విజయనగరం ప్యాలెస్‌కు వెళ్ళి, అక్కడ కాఫీ త్రాగడం తగ్గించుకొని, ఇంకొక

కుటీరానికివెళ్ళే రోజులు వచ్చేటప్పటికీ నేనుకూడా ఎడ్జెస్ట్ చేసుకొని, మా ముక్కామలలో ఒక కుటీరం వేసుకుని ఉంటానని మనవిచేస్తూ, అంతవరకు ప్రపంచ ధర్మంతోటి వారూ, నేనూ కూడా వెళ్ళవలసిందేనని మనవి చేస్తున్నాను.

Mr Speaker:—The question is:

"That the Bill be read a third time and passed".

The motion was adopted.

THE MADRAS ESTATES (ABOLITION AND CONVERSION INTO RYOTWARI) (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1958

Sri K Venkata Rao:—Mr. Speaker, Sir, I beg to introduce the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1958, and move that the Bill be read a first time."

Mr Speaker —Motion moved

శ్రీ కె. వెంకటరావు:—అధ్యక్షా, ఇది అందరికి కావలసిన బిల్లు. మద్రాసు ఎస్టేట్స్ ఎబాలిషన్ యాక్టులో ఉన్నటువంటి ఒమిషన్స్ పూర్తిచేయటంకోసం, అనుభవ పూర్వకంగా తరువాత తెలిసిన విషయాలు తీసుకోవటం కోసం, యీ బిల్లు తీసుకు రావలసి వచ్చింది. అక్కడ జరిగిన విషయాలు ఏమిటంటే, మనము జమీందార్లకు ఎడ్వాన్స్ కాంపెన్సేషన్ ఇచ్చాము. ఇంటరమ్ పేమెంట్స్ యిచ్చాము. తర్వాత ఫైనల్ కాంపెన్సేషన్ రోజులు వచ్చాయి. ఇంతే గాక, యీ లాండ్‌హోల్డర్స్ కోర్టులలో రిట్స్ వేశారు. ఇప్పటికి 13 మాత్రమే ఉన్నాయి లెండి. మిగిలినవన్నీ, 2,900 దాకా తీసుకోబడ్డాయి. ఈ రిట్స్ వేసినప్పుడు కోర్టుస్ కొన్ని చోట్ల స్టే ఆర్డరులు యిచ్చాయి. ఆ స్టే ఆర్డరు యివ్వటంతోటి, అక్కడ స్టే ఉన్నది కనుక, రైతుల దగ్గర నుండి రెడ్యూస్డ్‌రెంట్ కాకుండా (తగ్గింప బడినటువంటి రెంట్ కాకుండా) వారు మామూలుగా వసూలు చేసుకొనే హెచ్చు రెంట్ యీ బీద రైతులందరి దగ్గర నుండి వసూలు చేశారు. ఇవన్నీ జరిగాయి. ఇవి మళ్ళీ ఏడ్‌జస్ట్ చేసుకోక తప్పదు. మనం యిచ్చిన కాంపెన్సేషన్ సగం ఇవ్వాలని ఉన్నది. వంద రూపాయలు మనం యివ్వవలసిఉంటే, 50 రూపాయలు డిపాజిట్ చేశాము. కాని వంద రూపాయలు యివ్వవలసిన అవసరం లేదని తేలింది. అందువల్ల మనము యిచ్చినటువంటి నాలుగు రూపాయలో, ఐదు రూపాయలో, పది రూపాయలో మనము తిరిగి వసూలు చేసుకోవలసిన అవసరం ఉన్నది. అందుకు అధికారం తీసుకోవటానికి యీ బిల్లులో ఒక క్లాజు ఉంది. తర్వాత, ఇంటరమ్ పేమెంట్స్ అంటే, వారికి పూర్తిగా కాంపెన్సేషన్ ఇచ్చేదాకా

యీ ఇంటరమ్ పేమెంట్ అని, యీ బేసిక్ యాన్యువల్ సమ్ మూడవ వంతులో కొంత తీసేసి యివ్వటం జరిగింది. మనం సగం కాంపెన్సేషన్ యిచ్చినా, పూర్తిగా ఇంటరమ్ పేమెంట్ యివ్వటం జరుగదు. అది తగ్గించుకొని మిగిలింది మనం వసూలు చేసుకోవటం ఉండాలి. మిస్ కాలిక్యులేషన్ వల్ల వంద రూపాయలు యివ్వవలసిన వాడికి 102, 103 రూపాయలు యిచ్చాము. అది మళ్లీ ఎడ్జస్ట్ చేసుకొనే అధికారం కావాలి. ఇవన్నీ ఉజ్జాయింపుగా లెక్క వేసుకుంటే, యీ క్రింది విధంగా లెక్క తేలింది. ఇవి కేవలం ఉజ్జాయింపు లెక్కలే. ఎందుకంటే, ఫైనల్‌గా సర్వే సెటిల్‌మెంట్ అయితేగాని, మనము సమంగా అంకె లెంతో చెప్పటం కష్టము. 34,529 కేసెస్‌లో లాండ్ హోల్డర్స్ ఎక్సెస్ కలెక్షన్ చేశారు. అంటే రైతుల దగ్గరనుంచి ఎక్కువగా పుచ్చుకొన్నారన్నమాట. ఈ మొత్తం 11,09,164 రూపాయల 13 అణాలు. 104 విషయాలలో లాండ్ హోల్డర్స్‌కు ఎరియర్స్ ఆఫ్ రెంట్ క్రింద ఎక్సెస్ పేమెంట్ చేయటం జరిగింది. ఆ మొత్తం 1,18,775 రూపాయల 8 అణాలు. మిగిలిన కేటగిరీస్‌లో, 22 కేసులలో రు. 33,114-4-3 యిచ్చాము. ఇంకా 13,550 కేసులలో యీ అన్ రెడ్యూస్డ్ రెంట్స్ ప్రకారం రెంట్స్ వసూలు చేయక రైతుల దగ్గరనుండి కొంత హెచ్చు వసూలు చేసి లాండ్ హోల్డర్స్‌కు పేమెంట్ యిచ్చిన మొత్తం రు. 3,15,040-3-6. ఇవి ఎడ్జస్ట్ చేసుకోవటానికి మనం యీ బిల్లు ద్వారా పవర్ తీసుకుంటున్నాము. అంతేగాని ఇంకో విషయం యీ బిల్లులో లేదు. కేవలం యీ అధికారములను మాత్రమే తీసుకోవటం కోసం, మిగతా ఏ సెక్షన్స్‌ను మార్చకుండా, 41, 50, 54, 54-ఎ, 55 సెక్షన్స్‌లో మాత్రమే ఎమెండ్‌మెంట్స్ పెట్టాము. ఇదేరకంగా మద్రాసు రాష్ట్రంలో కూడా, అప్పుడే బిల్లు తయారై పాస్ అవుతోంది. మన యొక్క అవసరములను బట్టి యీ బిల్లు తేవటం జరిగింది గనుక, దీనిని సభ్యులందరు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. అధ్యక్షా, తమరు అనుమతిస్తే రీ డ్రాఫ్ట్ చేయవలసిఉన్నది. అది సెకండ్ రీడింగ్ వచ్చినపుడు తమకు మనవి చేస్తాను.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:—అధ్యక్షా, మంత్రిగారు యీ సవరణ తీసుకొని వచ్చినందులకు సంతోషముగానే ఉన్నది. ఎందువల్ల నంటే, యిప్పటికి ఎంతో కాలముగా యిలాంటి సవరణ తీసుకొనిరావాలని మేము పదే పదే చెబుతూ వచ్చాము. ఇప్పటికి తీసుకొని వచ్చారు. మంత్రిగారు యీ సవరణ విషయములో చెప్పిన దానిని బట్టి, ఆంధ్రప్రాంతమునవున్న పదకొండు జిల్లాలలో వున్న జమీందార్లు Rent Reduction Act ప్రకారము కాకుండా excess గా శిస్తులు రైతుల వద్ద నుంచి వసూలు చేశారని చెప్పారు. ఈ విధముగా excess గా వసూలు చేసిన సొమ్ము ఎంత ఉంటుందో తెలియదు.

శ్రీ కె. వెంకటరావు:—అదే. 3 లక్షల 45 వేలు ఉంటుందని చెప్పాను గదా।

శ్రీ జి. ఎలమందారెడ్డి:—ఈ సొమ్ము అంతా Rent Reduction Act క్రింద వసూలు చేయవలసిన సొమ్ము కంటే ఎక్కువగా వసూలు చేసిన సొమ్ము, ఈ సొమ్మును ఎవరి వద్ద నుంచి అయితే వసూలు చేశారో, వారికి ఏవిధముగా refund చేస్తారో కూడా మంత్రిగారు వివరిస్తే దాగా ఉండేది.

శ్రీ కె. వెంకటరావు:—అది అసలు యాక్టు లోనే ఉన్నది. ఎక్కడైతే excess గా వసూలు చేశామో అది final గా settle చేసేటప్పుడు వారికే re-adjust చేయటానికి యిదివరకు యాక్టులోనే ఒక provision ఉన్నది. ఈ provision M in Act లోనే ఉన్నది. ఈ సొమ్ము వారికే refund చేయబడుతుంది.

శ్రీ జి. ఎలమందారెడ్డి:—రెవిన్యూ మంత్రిగారు చెప్పేది Rent Reduction Act ప్రకారమేనా? అది బిల్లులో చూశాము. ఎక్కడను కన్పించ లేదు

శ్రీ కె. వెంకటరావు:—ఎస్టేటు రద్దు చట్టం, ఈ బిల్లు కలిపి చదువు కుంటే అర్థమవుతుంది ఆ యాక్టు కాపీలు వది, యిప్పుడు సభ్యులకు సప్లయి చేయడము జరిగింది. అసలు Rent Reduction అయిపోయిన తరువాత, వసూలు చేసి యిచ్చివేశాము. జమీందార్లకు final గా compensation payment settle చేయవలసి యున్నది. రైతులకు కూడా settle చేయాలి. అందువల్ల అందులో ఏమైనా తేడాలు ఉంటే Ryotwari settlement జరిగినప్పుడు ఈ excess సొమ్ము re-adjust చేస్తామని చెప్పాము. ఈ విధముగా వసూలు అయిన సొమ్ము అంతా కూడా ఎవరివద్ద నుంచి అయితే అధికముగ వసూలు చేశారో వారికే తిరిగి యిచ్చివేయడము జరుగుతుంది.

శ్రీ జి. ఎలమందారెడ్డి:—నెల్లూరు జిల్లా. సూళ్లూరుపేట తాలూకా మొదలైన చోట్లలో Estate ప్రాంతాలు ఉన్నవి. అక్కడ జమీందార్లు వేసిన దావాల వల్ల కోర్టులనుంచి stay orders వచ్చినవి ఆ రూపేణా అయిదారు సంవత్సరాల దాకా collection work ఆగిపోయినది. ఇప్పుడు ప్రభుత్వం ఆ Estates స్వాధీనము చేసుకున్నతరువాత Rent Reduction Act ప్రకారము

కాకుండా, యింత మొత్తము యివ్వాలి అని ప్రభుత్వం notify చేశారో లేదో తెలియదు కాని. యీ అయిదారు సంవత్సరాలది ఒకేసారి పూర్వపు రేట్ల ప్రకారము వసూలు చేయమని చెప్పినట్లుగా రైతులు విన్నందున రైతులలో చాలా గందర గోళము, ఆందోళన జరుగుతున్నది. అలాంటి సందర్భములో రైతుల వద్ద excess గా వసూలుచేసిన సొమ్ము మరల re-adjust చేయడమనేది ఊరకనే accounts లో జరుగుతున్నదే కాని. ఆడబ్బు రైతాంగానికి చేరడం చాలా అరుదు. ఈ విషయం మంత్రిగారికీ, మనకందరికీ తెలుసు. ఈ మొత్తములు మరల re-adjust చేసేటప్పుడు తహశీల్దారు దగ్గరనుంచి, Revenue Inspector దగ్గర నుంచి, కరణము, మునసబుల దగ్గరనుంచి. రైతులకు చెందేటట్లుగా adjust చేయాలి, కాని అది క్రమముగా జరుగుతుంది అనుకోవడము నమ్మకము లేని విషయము.

శ్రీ కె. వెంకటరావు:—ఇందులో ఉన్న mistake అసలు ఈ డబ్బు యివ్వడము లోనే ఉన్నది. ఇటీవల కొన్ని remissions కూడా కొన్ని జిల్లాలలో ఇచ్చాము. ఈ విధముగ వసూలు చేసిన సొమ్ము చాలా స్వల్పముగానే ఉంటుంది. ఇందులో ఒక రూపాయి, రెండు, మూడు. నాలుగు, అయిదు, ఈ విధముగ చిన్న మొత్తములుగానే ఉంటాయి. అవి రైతులకు తిరిగి యివ్వడము అనే పద్ధతి లేకుండా, మరల వారు యివ్వవలసిన సొమ్ము క్రింద adjust చేయడం జరుగుతుంది. లేకపోతే ఎలమందారెడ్డిగారు చెప్పినట్లుగానే జరుగుతుంది. అది నిజముగ వాళ్ళకు అందనే అందదు. ఆ విషయము తెలిసే, ముందుముందు యివ్వవలసిన శిస్తుక్రింద adjust చేస్తే, వారికి పూర్తిగా యిచ్చినట్లే అవుతుంది. ఈ సొమ్ము ఎవ్వరికీ కూడా పోకుండా ఉండటానికి, యీ పద్ధతి ప్రకారము వారికి తప్పకుండ అందేటట్లు చేస్తాను.

శ్రీ జి. ఎలమందారెడ్డి:—ఇప్పుడు మంత్రిగారు చెప్పిన పద్ధతి ప్రకారము లెక్కలు అన్నీ చాలా వివరముగానే ఉంటాయి అనుకోండి. కాని రైతుల సంఖ్య పెరుగుతుంది. అందువల్ల యీ పద్ధతి అవలంబింప జేసేటప్పుడు అతి జాగ్రత్తగా చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఇకపోతే క్రొత్త విషయము ఒకటి ఉన్నది. ఇప్పుడు ఉన్న Estates లో ప్రభుత్వము notify చేయకుండ ఉన్న ప్రాంతాలలో ముందుగా ఎస్టేటుదారుడే వసూలు చేసినవి కొన్ని ఉన్నవి. ఎందుకంటే అవి ప్రభుత్వము క్రిందికి వచ్చేటంత వరకు వసూలుచేసే అధికారము వారికి ఉన్నది. కాని ముందు ప్రభుత్వము క్రిందికి వచ్చిన estates, notify చేయకుండ ఉన్నవి. అలాంటి వాటి విషయములో

excess గా వసూలు చేయకుండా చూడాలని కోరుతున్నాను. ముందుగా ఎస్టేటు దార్లు, In .m l..rs వసూలు చేసుకున్న సొమ్ము బ్యాంకులలో నే వేసుకుని ఉంటారు గనుక, వారికి ఈ సొమ్ము మీద వడ్డీకూడ వచ్చి ఉంటుంది. ఆవడ్డీ రేటు కూడా 3% మాత్రమే పెట్టారు. ఇంత తక్కువ రేటు ఏమంత సమంజసంగా లేవని అనుకుంటున్నాను. 1941 నుంచి ఏ పది సంవత్సరాలో అయింది. వడ్డీచూస్తే చాలా వచ్చి ఉంటుంది. ఒక్కొక్క చోట, రైతులు 20 రూ॥లకు, 30 రూ॥ లకు మించి చెల్లించిన ఘటనలు కూడా ముఖ్యంగా వెంకటగిరి Estates లో చాలా ఉన్నవి. అందువల్ల ఆ ప్రకారము లెక్క వేసుకున్నప్పటికినీ, సుమారు వడ్డీరేటు 6% ప్రకారము వేసుకున్నా కూడా ఆసొమ్ము వడ్డీతో హెచ్చుగా రావటానికి వీలు అవుతుంది. యిందులో ప్రభుత్వము యిచ్చే మొత్తము కూడా ఉన్నవి. Rent Reduction Act లో 6% అని పెట్టారు గనుక, నూటికి 3 రూపాయలు వడ్డీ అనేది కాకుండ ఆరు రూపాయలు వడ్డీ అని పెట్టి తీరాలి. ఆవిధముగ చేస్తే రైతాంగానికి కొంతవరకు మేలుచేసిన వారమవుతాము. ఈ విషయము కూడా మంత్రిగారు తప్పకుండా ఆలోచిస్తారని, ఎక్కువగ శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యల్. లక్ష్మణదాసు (పాతపట్నం—జనరల్):—అధ్యక్షా, కంపెన్సేషన్ ఇచ్చే విషయములో రెవిన్యూ మంత్రిగారు ఈ amendment ను తీసుకొనివచ్చినందులకు వారికి, ప్రభుత్వానికి కూడా నేను అభివందనములు అర్పిస్తున్నాను. ముఖ్యంగా Rent Reduction విషయాలలో Courts లో జరిగిన వ్యవహారముల వల్ల st y orders రావడమునకు కారణము అయినది. దాని మీద ప్రభుత్వం వసూలు చేయడము ఆగిపోయిన తరువాత కొన్ని చోట్లలో జమీందార్లు గాని, ఈనాందార్లు గాని వసూలు చేశారు. వారు వసూలుచేసిన మొత్తములకు సంబంధించిన లెక్కలు అన్నీ చూస్తే, రైతులకు రశీదులు కూడా కొన్నిచోట్ల యివ్వలేదు. అందువల్ల యీ రెండు యాక్టులు కూడా తీసుకొని వచ్చాము. కాని ఫలానా గ్రామమునకు Rent Reduction Act వర్తిస్తుంది అనేది ప్రభుత్వం notify చేయాలి అనే విషయము చాలా గ్రామాలలోనివారికి తెలియదు. అది వర్తిస్తుందా, వర్తించదా, ఎవరికి డబ్బు కట్టాలి అనే విషయాలు తెలియక డబ్బు చెల్లించడములో చాల అవకతవకలు జరుగుతున్నవి, అందువల్ల ప్రభుత్వం ఒక consolidated Bill ను తీసుకుని వచ్చి abolish అయినటువంటి ఎస్టేటు గ్రామాలలో మరికొన్ని సౌకర్యములు కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. Rent Reduction జరిగినటువంటి గ్రామాలకు యితర రైత్వారీ గ్రామాలలో యిచ్చేటటువంటి సౌకర్యాలు ఏవీ లేవు. ప్రభుత్వము వసూలు చేస్తున్నటువంటి సొమ్మును జమీందార్లకో, ఈనాందార్లకో

compensation రూపములో ఇస్తున్నాము. కాని ఆ యా చోట్లలో వాగులమూలంగానో తదితర ఆధారములవల్లనో నీటి వనరులు కలుగజేయవలసి వచ్చేటప్పటికి, అవి మన ఆస్తులు కావుగదా, ఎందుకు చేయాలి అని జమీందార్లు, ఈనాందార్లు మిన్నకున్నారు. అదేమాదిరి టెక్కలి, పాతపట్టణము తాలూకాలలో జరిగినది. అవి కరువు ప్రాంతాలుగ ప్రభుత్వం ప్రకటించారు. అక్కడ శిస్తులు వసూలు చేయకుండా ప్రభుత్వం stay orders ఇచ్చారు. కాని Rent Reduction Act క్రింద ఆ యా గ్రామాలలో వసూలు చేయడం మాత్రం ఆపలేదు. Survey and settlement జరుగకముందే, ఇతర రైత్వారీ ప్రాంతాలలో ఇచ్చే సౌకర్యాలు యీ ఎస్టేటు గ్రామాలలో కూడా కల్పించ వలసిందిగాను, నీటి వాగుల ద్వారా నీటి వనరులు కల్పించ వలసిందిగాను ప్రభుత్వాన్ని కోరితే. consolidated గా ఒక బిల్లును తెస్తామని చెప్పారు. ఎక్కడెక్కడ అయితే శిస్తు excess గా వసూలు చేశారో, ఏ ఏ గ్రామాలలో ఏ ఏ stages లో ఉన్నవో అవి అన్నీ ప్రభుత్వం పరిశీలించి publish చేస్తే ప్రజలకు సౌకర్యముగ ఉంటుంది. ముఖ్యంగా యీ Rent Reduction సమస్యను గురించి వాస్తవముగ చూస్తే కళావెంకటరావుగారు ప్రజానీకానికి. రైతాంగానికి చేసేటటువంటి సహాయము, సేవ మరువరాని విషయములు. ఎంతో కాలముగా బాధలుపడుతున్న రైతాంగానికి అనేక విధములుగా సౌకర్యములు కలుగజేశారు. కాని దురదృష్టవశాత్తు కోర్టులలో అనేక ఆటంకాలు రావడమువల్ల ఎప్పటికప్పుడు వారు బిల్లులను తీసుకొని రావడము, తరువాత amending Bills ను తీసుకొని రావడము జరిగినప్పటికినీ, యింకను ఏదో విధముగా ఆటంకములు, చిక్కులు. వస్తూనే ఉన్నవి. ఈ Inam abolition, Estate abolition అనేదే గడ్డు సమస్యగా ఏర్పడినది. ఏమైనప్పటికినీ ఆ ఆటంకములు అన్నీ తీరిపోయేటట్లుగాను, ఇంకను ముందుముందు ఎలాంటి తగాదాలు రాకుండాను final గా సెటిల్ కావటానికి ఒక Consolidated Bill ను తీసుకొని వచ్చి కోర్టులో కూడ ఏవిధంగాను ఆటంకములు రాకుండా సౌకర్యములు కలుగ జేసినారు. గ్రామాలలో ఉన్న రైతాంగానికి ఎంత సహాయము చేస్తున్నది. ఈనాడు ప్రభుత్వం అనేకచోట్ల N. E. S Blocks ను open చేసి రైతాంగానికి సహాయము చేస్తున్నారు. కాని ఈ సౌకర్యములు ఆ ఎస్టేటు గ్రామాలు పొందలేకుండ పోతున్నవి. ఆ గ్రామాలలో ఇప్పటికి నలభై యాభై సంవత్సరాలుగా ఏలాంటి. నీటి వనరులుగాని. చెరువులకు మరమ్మతులుగాని లేకుండా ఉంటూ ఉన్నవి. రైతులు చాలా బాధలు పడుతున్నారు. అప్పటి ఈనాందార్లుగాని, జమీందార్లుగాని అవి బాగు చేయించనే లేదు. ప్రభుత్వం తెచ్చిన Rent Reduction Act క్రింద శిస్తు వసూలు చేయటానికి ప్రారంభించిన యీ పది సంవత్సరాలనుంచి కూడా, శిస్తులు వసూలు చేయడము జరుగుతున్నదే కాని అక్కడ మరమ్మతులు కాని, నీటి వనరులు కల్పిం

చడము కాని జరుగకుండా ఆటంకములు వచ్చినవి. రైతాంగానికి ఏదో కొంత సహాయము ప్రభుత్వము చేయగలిగింది. కాని రైత్వారీ గ్రామాలకు మాత్రము సౌకర్యాలు కలగలేదు. ఈ సౌకర్యాలు కలుగజేయ వలసిందిగా మన రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతవరకు వారు రైతాంగము విషయములో అవసరమైనప్పుడల్లా వెంట వెంటనే తగిన amending Bills ను తీసుకొని వస్తూ రైతాంగానికి అనేక విధములుగా సహాయపడుతూ ఉన్నందుకు వారికి నా ధన్యవాదములు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ బి. శంకరయ్య:—అధ్యక్షా, ఈ సవరణ బిల్లును నేను పూర్తిగా బలపరుస్తున్నాను. Estate Abolition Act కు ఈ విధంగా సవరణలు రావడం యిదే మొదటి పర్యాయం కాదు. ఇంతకు ముందు కూడా యిటువంటి సవరణలు కొన్ని రావడం, మేముకూడా వాటిని పూర్తిగా బలపరచడం జరిగింది. ఈ విధంగా ఒక్కొక్క సమావేశంలో చిన్న చిన్న సవరణల రూపంలో యివి వస్తున్నాయి. Estate Abolition Act అమలు జరపడంలో ఇప్పుడు వచ్చినటువంటి సవరణలే కాకుండా యింకా కొన్ని చిక్కులు కూడా ఉన్నాయి. ఈ సవరణలో కొన్ని స్పష్టంగా మార్చాల్సి నటువంటివికూడా ఉన్నాయి. వాటిని మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను. రైతులు ఫలానా విధంగా శిస్తులు యిచ్చేటట్లుగా యింకా కొంచెం స్పష్టంగా ఉంటే మంచిది. ఇదివరకు ఉన్నటువంటి Act లో అది స్పష్టంగా కనపడదు. స్పష్టంగా provision లేక పోయినప్పుడు రైతులు అనేక చిక్కులు పడాల్సి వస్తుంది. తరువాత rules ద్వారా రావచ్చు ననుకోండి. ఇంకొకటి ఏమిటంటే—ఒక నెల రోజుల లోపల శిస్తులు యివ్వక ఆలస్యం అయితే వాళ్ళ దగ్గర 6% interest ప్రభుత్వం వసూలు చేస్తున్నది. ఆ విధంగా రైతుల దగ్గర Rent Reduction Act ప్రకారం కాకుండా యింకా ఎక్కువ వసూలు చేసేటట్లయితే యిక మీదట దానిని ఆపుచేయాలి. ఇప్పటికే రైతులు అనేక చోట్ల ప్రభుత్వానికి దాకీ ఉన్నారు. దానిమీద ప్రభుత్వం 6% చొప్పున వడ్డీ తీసుకుంటున్నప్పుడు వాళ్ళకు యివ్వ వలసి నటువంటి amount కు 3 పెరసెంటే యివ్వడం న్యాయమైనది కాదు. అందువల్ల రైతులకు adjust చేసేటప్పుడు కూడా 6% యివ్వాలి. అదే విధంగా జమీందారుల దగ్గర మనం తీసుకొనవలసి నప్పుడు కూడా 6% లెక్కన తీసుకోవడానికి ప్రభుత్వానికి ఏవిధంగాను ఆక్షేపణ ఉండదని భావిస్తున్నాను. ఈ విషయాలను ప్రభుత్వం మళ్లీ ఆలోచించి యిప్పుడిచ్చి నట్లుగానే సవరణలు యిచ్చి ఆ రెండు విషయాలను స్పష్టం చేయాలని కోరుతున్నాను. Rent Reduction Act క్రింద ఎస్టేటుగా declare చేసినతరువాతకూడా మళ్లీ stay order తీసుకురావడం old rates వసూలు చేయడం అనేది యిప్పటికి కూడా చాలా గ్రామాలలో ఉన్నది. ఆ విధంగా రైతుల దగ్గర excess-rates వసూలు చేయకుండా యిక మీదట నైనా

Rent Reduction Act ప్రకారం వసూలు చేసేటట్లుగా దీనిలో provision ఏమీ లేదు. 3వ category క్రింద ఉండేటటువంటివన్నీ తీసుకోవాలని మనం యిదివరకే Estate Abolition Act కు ఒక సవరణ తీసుకువచ్చాము. కాని వాటిని యింతవరకు తీసుకోనందువల్ల వాటి పరిస్థితి చాల అధ్వాన్నంగా ఉన్నది.

(Sri S. Ranganadha Mudaliar in the Chair)

చెరువులకు మరమ్మతులు లేవు. వ్యవసాయం క్షీణించి పోతున్నది. కొన్ని గ్రామాలలో రైతాంగం ఉండటానికే వీలులేనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పుడున్నటువంటి పరిస్థితే చాల తీవ్రమైనటువంటి పరిస్థితి ఇంకా యీ విధంగా పొడిగించినట్లయితే అక్కడ పూర్తిగా వ్యవసాయం క్షీణించిపోయి మనం ఎక్కువ మొత్తాలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతుంది. Estate Abolition Act క్రింద తీసుకున్నటువంటి గ్రామాలలో చెరువుల మరమ్మతుకు special గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఖర్చు పెడుతున్నప్పటికీ చాలా భాగం యిప్పటికింకా పూర్తికాలేదు. పడిన గండ్లు అలాగే ఉన్నాయి. ఇదివరకు సాగవుతున్నటువంటి దానిలో 1వ భాగం, 2వ భాగం కూడా సాగు కావడంలేదు. అందువల్ల యింకా యీ విధంగా కొనసాగించడం న్యాయం కాదు. రైతులకు నష్టం కలిగించే టటువంటి విషయాలలో త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయాలన్నీ ఆలోచించి వచ్చే సమావేశంలోనైనా-ఎప్పటి కప్పుడు వాయిదా వేయడం కాకుండా once for all పరిష్కారం అయ్యేటట్లుగా చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం తరపున హామీ కావాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ బి. శ్రీరామమూర్తి:—అధ్యక్షా, ఇప్పుడీ Amending Bill ను ప్రవేశ పెట్టిన సందర్భంలో కొద్ది వాక్యాలు మనవిచేస్తాను. ఈ విషయంలో రెవిన్యూ శాఖా మాత్యులు దయచేసి clarify చేయాలని కోరుతున్నాను. నాకు తెలిసినంత వరకు విజయనగరం తాలూకాలో గరికవలస అనే గ్రామం ఉన్నది. అన్ని ప్రాంతాలలో చేసినట్లే అక్కడ కూడా Rent Reduction Act వర్తించేటట్లు చేశారు. ఆ Act వర్తించక పూర్వము, వర్తించిన తరువాత కూడా అధికమైనటువంటి శిస్తులనే అక్కడ ఉన్నటువంటి ఈనాందారులు వసూలు చేయటం జరిగింది. ప్రభుత్వం తిరిగి శిస్తులు వసూలుచేసే సందర్భంలో ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇంతవరకు అధిక శిస్తు వసూలు చేసినటువంటి సందర్భాలను ప్రభుత్వాధికారులకు చూపించి, యిటుపైన వసూలు చేయబోయే టటువంటి శిస్తులలో దీనిని జత పరచమని వారు కోరడం జరిగింది. ఆనాటి నుంచి యీనాటి వరకు కూడా దాని విషయంలో ఏరకమైన చర్య తీసుకోలేదు. ఇంకా అక్కడ మొత్తం

శిస్తు వసూలే జరగలేదు . Pending గానే ఉండిపోయింది. ఏ ఈనాందారయినా సరే ఏ భూఖామందైనా సరే Rent Reduction Act కు వ్యతిరేకంగా అధిక శిస్తు వసూలు చేసినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చినట్లయితే ఆ రైతాంగం దగ్గర రశీదులున్న సందర్భంలో తక్కిన సంవత్సరాలకు యిది జమ కట్టవలసి ఉంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను. ఈ విషయంలో మంత్రిగారు తెలియపరుస్తారని ఆశిస్తున్నాను.

అదే రకంగా Rent Reduction Act వర్తించనటువంటి గ్రామాల దుస్థితి కూడా మనవి చేయవలసి ఉన్నది. ఆ ప్రాంతంలోని చెరువులకు అనేక సంవత్సరాలనుంచి మరమ్మతులు జరగడం లేదు. అక్కడ పంటలు పాడైపోయి ఎన్ని దఫాలు పిటీషన్‌లు పెట్టుకొన్నప్పటికీ చూసేవాళ్లు ఎవరూ లేరు ఎందుకంటే ప్రభుత్వానిది బాధ్యత కాదు. అవి ఈనాందారుల తాలూకు గ్రామాలు. ఈనాందారులు ఎవరూ మరమ్మతు చేయరు. వాటికి శిస్తు తగ్గిపోయింది. వచ్చే ఆదాయం తగ్గింది. "ఇకమీదట ప్రభుత్వంవారు తీసుకుంటారేమో, ఎందుకు చేయాలి? అని వాళ్లు ఊరుకున్నారు. మరమ్మతు చేసుకోడానికి రైతాంగానికి శక్తి లేదు. పంటలు పాడైపోతూ ఉంటే చూస్తూ ఊరుకుంటున్నారు. ఇటువంటి గ్రామాలు పెరుగుతున్నాయే గాని తగ్గడంలేదు. అందుచేత Rent Reduction Act వర్తించేటటువంటి ప్రతి గ్రామం లోను నీటి వనరులను బాగు చేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి ఇటువంటి అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి మాకు అవకాశం కల్పించినట్లయితే స్వయంగా, విడివిడిగా గ్రామాల వారీగా వారికి తెలుప గలుగుతామని మనవి చేస్తూ ఈ రెండు విషయాలను గురించి clarify చేయవలసిందని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను

*శ్రీ పి. రాజగోపాల నాయుడు (తవనంపల్లి):—అధ్యక్షా ఈబిల్లు తీసుకు వచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తున్నాను. అయితే వారు చర్చకు సమాధానం చెప్పే సందర్భంలో ఒక వివరణ చేయాలని కోరుతున్నాను. చిత్తూరు జిల్లాలో కొన్ని సంస్థానాలలో "ధాన్యపు శిస్తు" ఉండేది. Rent Reduction Act వచ్చిన తరువాత కొన్ని సంవత్సరాలకు ఒక సవరణ ప్రతిపాదించ బడింది. ధాన్యపు శిస్తులు ఎక్కడెక్కడయితే చెల్లిస్తున్నారో ఆ ప్రాంతాలలో Rent Reduction Act ప్రవేశ పెట్టినప్పటికీ హెచ్చు శిస్తులు చెల్లించ వలసి రావడం వల్ల, రైత్వారీ ప్రదేశాలలో ఎక్కడయితే ఎక్కువ నీటి శిస్తు చెల్లిస్తున్నారో ఆ నీటి శిస్తును, లేక ఎక్కడయితే ఎక్కువ మెట్ట శిస్తును చెల్లిస్తున్నారో ఆమెట్ట శిస్తును చెల్లించాలని చెప్పినారు. ఈ మధ్య రెండు, మూడు

సంవత్సరాలుగా రైతులు land hol!ers కు హెచ్చుగా చెల్లించి ఉన్నారు. కాబట్టి ఆ డబ్బును కూడా l.nd holders నుండి వసూలు చేస్తారేమో మంత్రిగారు సెలవివ్వాలని కోరుతున్నాను. అంతేగాక ఈ డబ్బును recover చేసేదానికి ప్రభుత్వానికి అధికారం ఉండాలని అడుగుతున్నారు. Recover చేసిన తరువాత ఏమిచేయబోతున్నారనేది ఈ బిల్లులో లేదు. దానిని రైతులకు తప్పనిసరిగా వాపసు ఇస్తారో? లేదో? వివరించాలని మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రభుత్వం కొన్ని ఈనాం గ్రామాలలో కూడా శిస్తు వసూలు చేస్తున్నవి. లాండ్ ఓనర్స్ తరపున ప్రభుత్వం నిలిచి శిస్తులు వసూలుచేసి యిస్తున్న గ్రామాలలో నీటివనరులను మరమ్మతు చేయుటను ప్రభుత్వమే స్వీకరించాలని సవినయంగా మనవి చేస్తున్నాను. ఆ యా గ్రామాలలోని నీటి వనరులను బాగు చేయించాలని ఈనాందారులకు, ఎస్టేటు హోల్డర్సుకూ ఎంత చెప్పినా వారు చేయడంలేదు. ప్రభుత్వం మాత్రం వారి పక్షాన నిలిచి శిస్తులు వసూలుచేసి యిస్తున్నది. అందువల్ల ప్రభుత్వం ఆ ఈనాందారుల చేత నీటి వనరులను బాగు చేయించాలి. లేదా ప్రభుత్వమే బాగు చేయించి వారి దగ్గరనుంచి డబ్బు వసూలు చేయాలి. ఇతర జిల్లాలలో వలెనే చిత్తూరు జిల్లాలో కూడా నీటివనరులకు మరమ్మతులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. నీటి వనరులు ఉన్నప్పటికీ అవి ఉపయోగంలో లేనందువల్ల పైరులు వేసుకోవడానికి వీలు లేకుండా ఉన్నది. ఈ పైన అయినా ప్రభుత్వం వాటిని గురించి తగిన చర్య తీసుకుంటుందని ఆశిస్తూ నేను విరమిస్తున్నాను.

శ్రీ ఎం. సత్యనారాయణరాజు.—అధ్యక్షా, రెంట్ రిడెక్షన్ అక్ట్ క్రింద దీని పొజిషన్ చాలా అధ్వాన్నంగా ఉన్నది. 1948 వ సంవత్సరము చట్టము ప్రకారం ప్రభుత్వం వారు రెంటు తగ్గించి వసూలు చేసినా, ఈనాందారుకు ఏమీ పే చేయలేదు. అటువంటి కేసులు యిప్పుడు చాలా ఉన్నాయి. రెంటు రిడెక్షను పేరుతో రైతుల నుంచి శిస్తులు వసూలు చేస్తున్నారు. కాని వారికి కావలసిన సదుపాయాలేమీ చేయడం లేదు. చెరువులు, కాలువల మరమ్మతులు గాని, ఎరువులు సప్లయి చేసే విషయంలో గాని రెంటు రిడక్షను అక్టు క్రింద ఏమీ సదుపాయాలు కలుగలేదు. ఒకవేళ రైతులనుంచి ఎక్సెస్‌గా వసూలుచేసి ఉంటినట్లయితే వాపస్ చేయాలని బిల్లులో మాత్రం చాలా చక్కగా ఉన్నది. కాని యింతవరకూ దాని విషయమై ఏ విధమైన చర్య తీసుకోబడలేదు. ఇక ముందైనా తగిన చర్య తీసుకుంటారనే నమ్మకం లేదు. రెంట్ రిడెక్షన్ అక్ట్ వచ్చిన తరువాత మామూలుగా ప్రభుత్వ ఏరియాలో ఉన్న రైతుల మాదిరిగానే వీరికి కూడా నీటి వనరులు, ఎరువుల సప్లయి మొదలైన విషయాలలో సదుపాయాలను కలుగజేసి సమాన ప్రాతిపదికను చూపించాలని కోరుతున్నాను. ఈ రెంటును వసూలు

చేయుటలో ప్రభుత్వం 10% తీసుకొని మిగతాది ఈనాందారుకు వెంటనే పేమెంటు చేయాలి. ఇప్పుడు పేమెంటు కానివారు చాలామంది ఉన్నారు. దీనిమీద ఆధారపడిన కొన్ని కుటుంబాలు చాలా యిబ్బంది పడుతున్నాయి. అటువంటి యిబ్బందులు లేకుండా, వెంటనే తగిన చర్య తీసుకోవాలని కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అధ్యక్షా, రెంట్ రిడెక్షన్ ఆక్టును అమలు జరిపేటటువంటి సమస్యకు అన్వయించే బిల్లుగా కనిపిస్తోంది యిది. కొన్ని చోట్ల రెంటు రిడెక్షను ఆక్టును అమలు చేయడం జరిగింది. ప్రభుత్వం డబ్బు వసూలు చేసింది. డబ్బు ట్రెజరీలో ఉంది. ఈనాడు ఉన్నటువంటి అగ్రహారం దారులు—అంటే ఈనాందారులు కోర్టుకు వెళ్లి 'స్టే' తీసుకువచ్చారు. ఈ డబ్బు వారు తీసుకోవడం లేదు ప్రభుత్వం యిస్తామన్నప్పటికీకూడ వారు తీసుకొనుట లేదు. మేము 'స్టే' తీసుకువచ్చాము, కనుక రెంట్ రిడెక్షన్ ఆక్టు అమలు జరిపి నప్పటినుంచి యధాప్రకారంగా, యిదివరకు ఉన్న పద్ధతిలో చెల్లింపవలసిన డబ్బంతా చెల్లించండి అని నిర్బంధం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులలో యీ బిల్లు దానికి ఏమైనా సహాయం చేయడానికి ప్రయత్నిస్తుందా? అనేది విపులంగా తెలియచేయాలని మంత్రిగారిని కోరుతున్నాను. సహాయం చేయదు అని చెబుతు న్నారు. రెంటు రిడెక్షను అనుమానంగా, ఏదీ తేల్చకుండా ఉంటే హైకోర్టు డెసిషన్ వల్ల చిక్కులు వస్తే వాటిని సరిచేసుకోవడానికి కావలసిన లెజిస్లేషను తీసుకువచ్చాము. 1906 ప్రాంతంలో ఈనాం గ్రామాలుగా డిక్లేర్ చేసిన వాటన్నింటికీ అప్లయి చేసేటట్లుగా మరొక బిల్లు తెచ్చారు. వాటిలో కొన్ని దేనికీ చెందకుండా పోతున్నాయి. గుంటూరు జిల్లాలో యిటువంటి ఉదాహరణలు అనేకం ఉన్నాయి. తురగావారి పాలెం, గరికపాడు మొదలైన అగ్రహారా లున్నాయి. డిటెయిల్సు యివ్వక పోతే బాగుండదని చెబుతున్నాను. వాటిని ప్రభుత్వం ఈనాములుగా డిక్లేర్ చేసింది. రెంటు రిడెక్షన్ ఆక్టు అప్లయి చేసింది. కొన్నాళ్ళపాటు శిస్తులు వసూలు చేశారు. డబ్బు ప్రభుత్వం దగ్గర ఉన్నది. అగ్రహారందారు 'స్టే' తెచ్చారు, ఈ చట్టం అమలు జరుగదు అంటున్నాడు. అలా అమలు జరుగనప్పుడు మనం యీ పద్ధతికాకుండా యింకొక విధంగా తీసుకురాకపోతే రైతులు ఎటూకాకుండా పోతున్నారు. కర్నూలులో ఉండగా తెచ్చిన బిల్లు అయినా అనువర్తింప జేయాలి 1/3 లాండ్ ఓనరుకు యిచ్చి మిగతా 2/3 వారు తీసుకోవాలి. రెంటు రిడెక్షను ఆక్టు అప్లయి అయిపోయి వారికి యిచ్చే కంపెన్సేషన్ యివ్వడం జరగడం లేదు. రెంటికీ చెందని అగ్రహారాలున్నాయి. ఈ విషయంలో మంత్రిగారు క్లారిఫికేషన్ యిస్తే మేముకూడా ఎక్కువ కంట్రిబ్యూట్ చేసి అర్థం చేసుకోడానికి వీలుంటుంది. కాబట్టి మంత్రిగారు విపులంగా చెప్పాలని కోరుతున్నాను

*శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు (వడమల్ పేట):— అధ్యక్షా, ఈ అమెండుమెంటు బిల్లులో నూతనంగా 3 క్లాజులు చేర్చబడినాయి. అవి 54 సి. డి. ఇ. పొరపాటుగా గాని, లెక్కల తప్పుల వల్ల గాని రైతులు లాండ్ హోల్డర్సుకు ఎక్కువగా యిచ్చివుంటే దానిని ఎరీయర్ ఆఫ్ లాండ్ రెవిన్యూ క్రింద వసూలు చేయవచ్చునని యీ మూడు సెక్షనుల ఉద్దేశం.

ఎడ్వాన్సుడు కంపెన్సేషన్‌గా యిచ్చినా సరే, యింటెరిమ్ పేమెంటుగా యిచ్చినా సరే, సెక్షను 55 క్రింద యిచ్చినా లేక లాండ్ ఓనర్సు పేరుతో డిపాజిట్ చేసినా ట్రిబ్యునల్సులో లాండ్ హోల్డర్ యొక్క క్రెడిటర్సుకు గాని యింకా యితరమైన హక్కులున్న వారందరికీ పంచిపెట్టడం జరుగుతోంది. ఈ విధంగా వీరు డిపాజిట్ చేసిన డబ్బంతా లాండ్ హోల్డర్‌కు చేరడం లేదు. వారి తాలూకా మెయింటెనెన్స్ హోల్డర్స్ గాని, యింకా యితరులు గానీ తీసుకొంటున్నారు. 'It shall be recoverable' అంటే ఎవరి దగ్గర నుంచి వసూలు చేస్తారు? అనేది ప్రశ్న. లాండ్ హోల్డర్ పేరుతో తీసుకుంటారా, లేక వారికి క్రెడిటర్స్ ఉంటారు కాబట్టి వారి దగ్గరనుంచి తీసుకుంటారా? లేక యింకా యితర మైనవిధంగా తీసుకుంటారా? అనేది ప్రశ్న. క్రెడిటర్సు ఉంటారు, మెయింటెనెన్స్ హోల్డర్స్ వుంటారు. మెయింటెనెన్స్ హోల్డర్స్ వృద్ధులై చనిపోతారనుకోండి. వారి కుటుంబంలో షేరర్సు కూడా ఉంటారు షేరర్సుఅంతా యీ వచ్చిన మొత్తాన్ని పంచుకోవాలని ప్రభుత్వం వారి అభిప్రాయమా? ఈ మూడు సెక్షనులలోనూ ఫలానవారి దగ్గర నుంచి వసూలు చేయాలని లేదు. 'shall be recoverable on land revenue' అన్నారు. అంటే అది యెవరి దగ్గరనుంచి వసూలు చేస్తారు?

శ్రీ కె. వెంకటరావు:— ఆ మూడు సెక్షనులలోనూ లాండ్ హోల్డర్ దగ్గరనుంచి వసూలు చేయాలని లేదా?

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు:— ఈ విషయాన్ని ప్రభుత్వంవారు కొంచెం క్లారిఫై చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటరావు:— అధ్యక్షా, ఈ బిల్లు యొక్క అవసరాన్ని గురించి అందరకూ ఏకగ్రీవమైన అభిప్రాయం ఉన్నది. కాని, వారి చర్చలో దీనికి సంబంధించని చాలా విషయాలు వచ్చాయి. ఈ బిల్లుకు సంబంధించిన వాటికి మాత్రమే నేను సమాధానం చెబుతాను. కొంత మంది గౌరవ సభ్యులు ఎస్టేటు గ్రామాలను గురించీ, యింకా ఎక్కడో జరుగుతున్న అన్యాయాలను గురించి మాట్లాడారు. అవి యీ బిల్లుకు సంబంధించినవి కావు కనుక నేను వాటికి సమాధానం యివ్వటానికి ప్రయత్నం చేయటంలేదు.

ఇక దీనికి సంబంధించిన చర్చలో ఎవరి దగ్గర యీ మొత్తాలు అన్యాయంగా వసూలు చేయబడ్డవో వారికి తిరిగి యిచ్చివేయాలని కూడా సూచించారు. దానికి సంబంధించి నేను యిక్కడ చెప్పేది ఏమంటే—యిప్పుడు ఏమీ చేయవక్కర లేదు; యీ విషయమై ప్రభుత్వం యిదివరకే చర్యలు తీసుకున్నది.

"Excess rents will be adjustel towarls future rents payable by royts in Estates not yet taken over and future Land Revenue p yble in Estates taken over" అన్న దానికి సంబంధించిన orlers అప్పుడే వెళ్లిపోయాయి. సర్వే సెటిల్మెంటు పూర్తి అయిన చోట్ల మిగిలిన యితర జిల్లాలలోకూడా యివి అప్పుడే అమలు జరుపబడుతున్నవి, గనుక యీ విషయమై నన్ను assurance యివ్వమని అడిగారు. దానికి నేను straight away assurance యిస్తున్నాను. దానిని అప్పుడే అమల్లో పెట్టారు. ఇందుకు సంబంధించిన orlers అప్పుడే వెళ్లిపోయాయి, గనుక దీనికి further amenlments అవసరం ఉండదు.

Opposition Party వారు 3 రూపాయల బదులు 6 రూపాయల వడ్డీ వసూలు చేయమని సూచించారు. ఆ రోజుల్లో Rs. 3 Market rate of borrowing వుండేది గనుక అది మూడు రూపాయలే పెట్టాము. పైగా యీ విధంగా market rate ఎక్కువ అయినప్పుడల్లా దానిని మార్చడం న్యాయంగా వుండదనే వుద్దేశంతో 3 రూపాయల చొప్పునే బకాయిలు వసూలు చేయడం మంచిదని ప్రభుత్వం నిర్ణయించింది.

రామకృష్ణరాజుగారు shall be recovered on Land Revenue అన్నారుగదా-దానిని ఎవరివద్దనుండి వసూలు చేస్తారు? అని అడిగారు. ఎవరి దగ్గర నుండి అయితే తక్కువ తీసుకున్నామో తిరిగి ఆ land holler వద్దనుండే రికవరీ చేయాలి. తరువాత దీనిలోనుండి కొంతమంది crelitors యిదివరకే తీసుకున్నారు గదా! వారి దగ్గరనుండికూడా వసూలు చేస్తారా? అని అడిగారు. దానికి మనమేమి చేయగలం? అది civil relationship. అప్పు తీసుకున్న వ్యక్తి సరిగా తీసుకున్నాడో లేదో, మనం ఎవరివద్దనుండి వసూలు చేస్తామో, ఆయన చూసుకోవాలి. మనం దానిలో కలుగ జేసుకో నవసరం లేదు. అప్పు తీసుకున్న వ్యక్తి వద్దకు వెళ్లి 'నువ్వు యిన్ని రూపాయలు ఎక్కువ తీసుకున్నావుగనుక, దానిని తిరిగి land holler కు తీసుకొచ్చి యిచ్చివేయి, అని చెప్పవలసిన బాధ్యత మనమీద లేదు' అనుకున్నాం.

శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు:—దానికి నేనే సమాధానం కూడా చెప్పాను. Credits విషయంలో కావలసివుంటే land holder యిచ్చుకోవచ్చు.

కాని sharers విషయంలో? నలుగు చిన్నదమ్ములు కలసి అప్పు తీసుకెళ్లారనుకోండి అప్పుడు వారందరిసీ విడిచి, ఆ డబ్బు అంతా land holder ను యివ్వమని అడగడం న్యాయమా?

శ్రీ కె. వెంకటరావు:— అక్కడ ఒక mistake వుంది Rents లో వసూలు చేసింది share holders ఎవరూ తీసుకు వెళ్ళలేదు. అయితే compensation లోవచ్చిందేమో share holders పట్టుకువెళ్లారు. Compensation క్రింద 50% యిచ్చాము. ఇప్పుడు compensation లో యింకా 50% అక్కడ వుందిగదా! ఎవరుపట్టుకెళ్లినా అక్కడ వుందిగదా!.

శ్రీ ఆర్. డి. రామకృష్ణరాజు:—Land revenue లో నుంచి deduct చేయదానికి సాధ్యంకాని మొత్తాలను recover చేయడం సాధ్యంకాని విషయమేనని నేనంటున్నాను.

శ్రీ కె. వెంకటరావు:—ఇందులో సాధ్యంకాని విషయం ఒక్కటే వున్నది. కాని దాని పేరు యిక్కడ చెప్పకూడదు. పైగా excess గా వసూలు చేసిన కేసులు చాలా తక్కువగానేవున్నవి. Prominent case నేను ఎరిగి వున్నది ఒక్కటే వున్నది. ఇటువంటి situations యింకా develop కాలేదు. కనుక ఆవిషయమై మనం భయపడ వలసిన అవసరం లేదు.

సభ్యులు దీనికి సంబంధించని విషయములు చాలా మనవి చేశారు. అందులో నీటివనర్లు బాగుచేయడం విషయంలో తగువులు వుంటున్నవనీ-యిటువంటి విషయాలు ఈ విషయంలో నాకొక్కచోటనే బాధవుంది. మని యీ దేశంలో Rule of the Law ను ఒప్పుకున్నాం. High Court తప్పు Judgment చెప్పినా, stay యిచ్చినా ఏమిచేసినా, దానిని మనం శాసన రూపకంగా మార్చుకున్నదాకా అనుసరించక తప్పదు. High Court లో writ వేశారనుకోండి. High Court stay order యిచ్చింది. అది మళ్ళీ కొట్టేయడమో, కొట్టేయక పోవడమో జరుగుతుంది ఈ లోగా 'యీ reduced rent యివ్వు' అని అడగటానికి అధికారం లేదు. constitutional గా ఆ విషయమై మనం యిక్కడ legislation పెట్టడానికి వీలు లేదు. జరిగిన అన్యాయాలను reetify చేయడానికి మనం ప్రయత్నిస్తున్నాం. సర్వే సెటిల్మెంటు పూర్తి అయిన తరువాత compensations యివ్వడం, తప్పు payments యింకేమైనా వున్నట్లయితే వాటిని సరిపుచ్చుకొనడం వీటన్నింటినీ చూసుకోవలసి వుంటుంది. ఈ విషయమై యీ నాడు కొంత కష్టమున్న విషయం నాకు తెలుసు.

అసలీ Estate Land Abolition Act ఎన్ని రూపాల్లో మారిందో చెప్పడంకూడా కష్టమే. కొంచెం హెచ్చుతగ్గుగా-ఒక్క stage లో తప్ప 10 ఏళ్ళనుంచి దీనిని నేనే చూస్తున్నాను. అయినా జ్ఞాపకముండడంలేదు. సభ్యుల కోరిక ప్రకారం జులై 31 వ తారీకు వరకు వచ్చిన amendments లో Estate Land Act rules అన్నీ కలిపి పుస్తకంగా అచ్చు వేయిస్తున్నాం. ఇవాళ కొద్ది కాపీలే వచ్చాయి. వాటిని యివాళ్టికి చూసుకో వలసిందిగా పార్టీ లీడర్సు అందరికి distribute చేశాను. ఒకటి, రెండు రోజుల్లో అవి సభ్యులందరికి అందే ఏర్పాట్లు చేస్తాను.

High Court Judgment లో Social Justice కు వ్యతిరేకంగాను, మన కోరికలకు వ్యతిరేకమైన పరిస్థితులు వున్నట్లయితే మనం amendment తెచ్చుకుంటూ వుండాలి. దీనికి వేరే మార్గం లేదు. అదృష్ట వశాత్తో, దురదృష్ట వశాత్తో, దానికి మనం ఒప్పుకున్నాం. మిగిలిన కష్టాలేమిటో కూడా నేను note చేసుకున్నాను. దానికి సంబంధించి final గా High Court, Supreme Court ల rulings వచ్చినప్పుడల్లా fight చేస్తూనే వున్నాం. ఇటువంటిదే యింకొక కేసు వుంది. లంకలు జమీందార్ల ప్రైవేట్ ప్రాపర్టీ కాదు. 50 సంవత్సరాలు అయిన తరువాత దానికి సంబంధించి Counter Judgment వచ్చింది. ఇంకా అపార్టీ fight చేస్తూనే వున్నాడు. అతనికి రెండు ఎకరాలు అయింది పొసం-అనుకు సుప్రీమ్‌కోర్టుకు వేళ్ళే స్తోమత లేదు. ఏళ్ళ తరబడి fight చేస్తూ ఎక్కడినుంచి తెస్తాడు డబ్బు? సుప్రీంకోర్టుకు తిరిగి అప్పీలు ఫైల్ చేస్తే ప్రభుత్వం స్పెషల్ ఆర్డరు వేసి-interfere అయి పని చేయడానికి చూస్తున్నది. ఆయన ఆ ఎకరాలు అమ్మేయడానికి సిద్ధంగా వున్నాడు. బేరం పెడితే ఆర్డినెన్సు తెస్తారని కొంతమంది బెదిరించడం వలన అది ఆగింది. సుప్రీమ్ కోర్టు జడ్జిమెంటు రావలసి యున్నది. జడ్జిమెంటు రాకముందే-ఈ విధంగా చేయటం తప్పు-అని మనం దానికి amendment ఎలా పెట్టగలం? ఇటువంటి చిక్కులు కొన్ని యిందులో వున్నాయి. ప్రత్యేకంగా కొంతమంది జమీందార్లు, యీనాందార్లలో కొంతమంది దీనివల్ల బాధపడుతున్నారు. సాధ్యమైనంత వరకూ కోర్టుల జడ్జిమెంట్సు వస్తూంటే ఒకటి, రెండు నెలల కాలంలోగా దీనికి amendments తీసుకు వస్తూనే వున్నాం. అందువల్లనే యీ Act కు యిన్ని amendments వచ్చాయి. మనం rules of law ను follow కావాలి కనుక దాని ప్రకారం రైతులకు అన్యాయం జరక్కుండా యీ వ్యవహారాన్ని పరిష్కరించటానికి మనం యత్నించవచ్చును. సభ్యులందరికీ యీ బిల్లుపై ఏకాభిప్రాయం కుదిరింది కనుక, త్వరలోనే దీనిని ఏకగ్రీవంగా పాస్ చేయ వలసినదిగా కోరుతున్నాను.

శ్రీ పి. గోపాలురెడ్డి (తిరుత్తని-జనరల్):—అధ్యక్షా, On point of information, sir, ఇప్పుడు ప్రభుత్వం వారు రైతులవద్ద వుండిపోయిన మొత్తాలను వడ్డీ

తో సహా వసూలు చేసి జమీందార్లకు యివ్వవలయునని ఒక నిబంధన పెట్టారు. అదేవిధంగా నిలిచిపోయిన రైతుల మొత్తాలకు కూడా వడ్డీ యివ్వడం న్యాయంగా వుంటుంది గనుక ఆ విధంగా చేయడానికి వుత్తర్వులు యిస్తారా?

శ్రీ కె. వెంకటరావు:—ఇదివరకు రైతుల వద్దనుంచి అన్యాయంగా వసూలు చేసిన సందర్భంలో-మనవద్ద, జమీందార్ల వద్ద వున్న మొత్తాలను తిరిగి రైతులకు యివ్వటానికే యీ యత్నమంతా.

శ్రీ పి. గోపాలురెడ్డి:—నే నడిగేది వడ్డీ సంగతి.

శ్రీ కె. వెంకటరావు:—వడ్డీ 3% చొప్పున.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:—ఇప్పుడు Rent Reduction Act లో 6% ప్రకారమని వుంది. అదే విధంగా దీనిని కూడా పెంచినట్లయితే బాగుంటుంది అందువల్ల అదనంగా చాలా మొత్తం మనకు వస్తుంది.

శ్రీ కె. వెంకటరావు:—1945 లో 6% వుంది. దరిమిలా తగ్గింది. 3% $2\frac{1}{2}\%$, $1\frac{1}{2}\%$ వరకు market rate యిదివరకు ఉండేది. ఆ subsequent years లోనే యీ పనులన్నీ జరిగాయి. Bill pass అయిన తరువాత జరుగ లేదు. కనుక దీనిని కూడా దృష్టిలో వుంచుకోవాలి. ఈ నాడు ఒకరో, యిద్దరో జమీందార్లు తప్ప యితరు లెవరూ యీ compensation లో భాగం యింటికి తీసుకెళ్ళే పరిస్థితిలో లేరు. మనం ఒక వేళ వసూలు చేద్దామన్నా వచ్చే మార్గం కూడా లేదు.

Mr. Chairman:—The question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a first time".

The motion was adopted.

Sri K Venkata Rao:—I beg to move.

"That the Bill be read a second time.

Mr. Chairman:— Motion moved.

(Pause)

Mr. Chairman:—The question is:

"That the Bill be read a second time.

The motion was adopted.

CLAUSE 2

Sri K. Venkata Rao:—I beg to move:

In the first proviso proposed to be substituted,

(i) Omit the word 'and' at the end of Clause (b) (ii) and insert that word at the end of sub-clause (b) (i);

(ii) Re-letter sub-clause (c) as sub-clause (d).

(iii) Insert the following as sub-clause (c), namely:—

'(c) the rents, if any, collected before the notified date by the land-holder from the ryots in respect of the Fasli year in which the Estate is notified and any amount collected by him from the ryots in excess of the rent determined under the Madras Estates Land (Reduction of Rent) Act, 1947 (Madras Act XXX of 1947) and outstanding to the credit of the ryots on the first day of that Fasli year, which rents or amounts cannot be adjusted by deduction under Section 50; and'.

Mr. Chairman:—Motion moved.

(Pause)

Mr. Chairman:—The question is:

"In the first proviso proposed to be substituted,

(i) Omit the word 'and' at the end of Clause (b) (ii) and insert that word at the end of Sub-clause (b) (i)".

The motion was adopted.

Mr. Chairman:—The question is:

"Re-letter sub-clause (c) as sub-clause (d)".

The motion was adopted.

Mr. Chairman:—The question is:

"Insert the following as Sub-clause (c), namely:—

'(c) the rents, if any, collected before the notified date by the landholder from the ryots in respect of the Fasli year in which the Estate is notified and any amount collected by him from the ryots in excess of the rent determined under the Madras Estates Land (Reduction of Rent) Act, 1947 (Madras Act XXX of 1947) and outstanding to the credit of the ryots on the first day of that Fasli year, which rents or amounts cannot be adjusted by deduction under Section 50; and'."

The motion was adopted.

Mr. Chairman:—The question is:

"That Clause 2, as amended, do stand part of the Bill

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill

CLAUSE 3

Sri K. Venkata Rao·—In Clause 3(b), I beg to move

"In the second proviso, after the words 'excess collections and the cesses', insert the words 'and other amounts'."

Mr. Chairman:- Motion moved.

(Pause)

Mr. Chairman:—The question is

"In the second rroviso to Clause 3(b), after the words 'excess collections and the cesses', insert the words 'and other amounts'."

The motion was adopted.

Mr. Chairman:—The questions is:

"That Clause 3, as amended, do stand part of the Bill.

The motion was adopted.

Clause 3, as amended, was added to the Bill.

CLAUSES 4, 5, 6, 7 and 8

Mr. Chairman: There are no amendments to Clauses 4 to 8. The question is:

"That Clauses 4, 5, 6, 7 and 8 do stand part of the Bill".

The motion was adopted.

Clauses 4, 5, 6, 7 and 8 were added to the Bill.

CLAUSE 1 (SHORT TITLE AND COMMENCEMENT AND PREAMBLE

Mr Chairman: The question is:

"That Short title and Commencement (Clause 1) and Preamble do stand part of the Bill".

The motion was adopted.

Short Title and Preamble were added to the Bill

Sri K. Venkata Rao:—I beg to move:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1958 be read a third time and passed"

Mr. Chairman: Motion moved.

శ్రీ జి. ఎల్లమందారెడ్డి:— అధ్యక్షా, ఇంతకు ముందు కొంతమంది మిత్రులు వెల్లడించినట్లు యీ బిల్లువల్ల చాలా యిబ్బంది లున్నవి. వాటి నన్నింటిని సమగ్రంగా పరిశీలించి దానికి సంబంధించిన సవరణ లన్నింటిని ఒకేసారి తీసుకు వచ్చిన యీ యిబ్బందులు తొలగిపోవుటకు వీలుంటుంది. ఇందులో Rent Reduction Act క్రింద repairs ఎగైరా విషయంలో మంత్రిగారు తగిన శ్రద్ధ తీసుకుంటారనీ, తరువాత యీ రైతులకు రావలసిన మొత్తాలు తగు జాగ్రత్తతో ముట్టేటట్లు వేస్తార ఆశిస్తూ యీ బిల్లును నేను బలపరుస్తున్నాను.

శ్రీ పి. గోపాలురెడ్డి:— అధ్యక్షా, జమీందారీ అబాలిషన్ బిల్లుకు కారకులైన శ్రీ కళా వెంకట్రావుగారు ఈ నాడు రెవెన్యూ మంత్రిగా ఉండి దానిలో ఉన్న సాధక బాధకాలను ఎప్పటి కప్పుడు ఆలోచించి సత్వరమే యీ బిల్లును తీసుకురావడం ఎంతో శ్లాఘనీయం. జమీందారీ గ్రామాలలో యింతవరకు అవస్థ పడుతున్న రైతుల కష్టాలు యిప్పుడు తీరిపోతవి. ఇంకా ఏవిధమైన యిబ్బందులు రాకుండా బాగా ఆలోచించి దీనిని సమగ్రమైన చట్టంగా రూపొందించాలని కోరుతూ, అందరూ దీనిని ఏకగ్రీవంగా ప్యాస్ చేయాలని కోరుతున్నాను. ఇంత ప్రజోపయోగకరమైన బిల్లును తెచ్చినందుకు కళా వెంకట్రావుగారిని నేను అభినందిస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా, ఈ బిల్లు కళా వెంకట్రావుగారు చాలా సంతోషంగా స్వీకరించ గలిగి నట్టిది. బహుశః అపోజిషన్ లేకుండా సంపాదించుకొన్న బిల్లు యిదే నేమో ?

శ్రీ కె. వెంకట్రావు:—ఇంతకు ముందు 5, 6 బిల్లులు అపోజషన్ లేకుండా ప్యాస్ అయ్యాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:—అందువల్ల కళా వెంకట్రావుగారిని అభినందిస్తున్నాను. దీనిలో ఉన్న చిక్కులను జడ్జిమెంటు వచ్చిన తర్వాత పరిష్కారం చేస్తామని మంత్రిగారు చెప్పినారు. జడ్జిమెంటు సంవత్సరాల తరబడి ఆలస్య మగుచున్నది. అందువల్ల చాలా అవస్థ పడుతున్నాము. ఆ జడ్జిమెంటు త్వరగా వచ్చునట్లు కృషిచేసి మొత్తం చట్టంలో ఎలాంటి అవసిష్టాలు లేకుండా చేయడం చాలా అవసరం. ఈ బిల్లును ప్రవేశ పెట్టినందుకు కళా వెంకట్రావుగారిని అభినందిస్తూ ఏకగ్రీవంగా ప్యాస్ చేయాలని కోరుతున్నాను.

Mr. Chairman: The question is:

"That the Madras Estates (Abolition and Conversion into Ryotwari) (Andhra Pradesh Amendment) Bill, 1958, be read a third time and passed."

The motion was adopted.

The House then adjourned till Half Past Eight of the Clock on Monday, the 18th August, 1958.